Website: www.subhatelangana.in
RNI-TELTEL/2017/72695

శుక్రవారం
2 ఆగస్టు 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 89
పేజీలు : 6
వెల : 3/-

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar





- ఆ అధికారం రాష్ట్రాలకు ఉంది: సుప్రీంకోర్టు
- పక్కా డేటాతోనే వర్గీకరణ చేపట్టాలి
- ఎస్సీ, ఎస్టీల్లోనూ క్రీమీలేయర్ అమలు
- 6-1 మెజారిటీతో తీర్పు వెల్లడి
- ఎస్సీలంతా ఒకే స్థాయిలో లేరు
- సీజే చంద్రచూడ్ బెంచ్ 565 పేజీల తీర్పు
- ఏపీ ఎస్సీ రిజర్వేషన్లపై తీర్పు పునఃసమీక్ష
- తీర్పుపై బాలగోపాల్ వ్యాసం ప్రభావం


# వర్గీకరణకు సై

## ఉప కులాలకు కోటా రాజ్యాంగబద్ధమే

**న్యూఢిల్లీ, శుభ తెలంగాణ**

కొన్ని దశాబ్దాలుగా దేశంలో రగులుతున్న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సమస్యకు సుప్రీంకోర్టు తెరవేసింది. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల ఉప వర్గీకరణ ఆమోద యోగ్యమేనని, ఆయా వర్గాల్లో అత్యంత వెనుకబడిన ఉప వర్గాల వారికి రాష్ట్రాల స్థాయిలో కోటాలో ప్రత్యేక కోటా కేటాయించవచ్చని ఏడుగురు సభ్యుల ధర్మాసనం గురువారం మెజారిటీ తీర్పును వెలువరించింది. ఎస్సీలంతా ఒకే స్థాయిలో లేరని, అందులో సామాజికంగా, విద్యాపరంగా మరింత వెనుబడిన వర్గాలు ఉన్నాయని, వాటిని పైకి తీసుకురావడానికి ఎస్సీ వర్గీకరణ చేయడానికి రాష్ట్రాలకు రాజ్యాంగబద్ధంగానే ఆ అధికారం ఉందని చరిత్రాత్మక తీర్పులో పేర్కొంది. దాంతో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగలకు ఎస్సీ రిజర్వేషన్లలో ప్రత్యేక కోటా ఇచ్చేందుకు మార్గం సుగమమైంది. ఇదే డిమాండ్ ఉన్న ఇతర చోట్లా ముందుకు వెళ్లనుంది. పలు రాష్ట్రాల్లో ఎస్టీల వర్గీకరణ కూడా చేపట్టాలని డిమాండ్ ఉంది. సుప్రీం తీర్పు నేపథ్యంలో వాటికి కూడా బలం చేకూరనుంది. వెనుకబాటుతనంపై పూర్తి కసరత్తు తర్వాతే వర్గీకరణ అమలు చేయాలని సుప్రీంకోర్టు 565 పేజీల సుదీర్ఘ తీర్పులో స్పష్టం చేసింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉప కులాల ప్రాతినిధ్యంపై, వెనుకబాటుతనంపై పూర్తి శాస్త్రీయమైన, గణాంక వివరాలతో సమాచారాన్ని సిద్ధం చేసుకున్న తర్వాతే వర్గీకరణ చేపట్టాలని తేల్చిచెప్పింది. అయితే, ఒక ఉప కులానికి నూటికి నూరు శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రాలు ఇష్టారాజ్యంగా నిర్ణయం తీసుకోవడం కుదరదని స్పష్టం చేసింది. - మిగతా 6లో

# ధర్మమే గెలిచింది



- 30 ఏళ్ల ఉద్యమంలో అమరులైన మాదిగ బిడ్డలకు అంకితం
- వర్గీకరణ పూర్తయ్యే వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టొద్దు
- చంద్రబాబు చేసిన చట్టాన్నే అత్యున్నత కోర్టు సమర్థించింది..
- త్వరలోనే ఒకే వేదికపై విజయోత్సవ సభ
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ

-3లో

## కేసీఆర్‌కు రాజకీయ జీవితం

# ఇచ్చిందే కాంగ్రెస్

- బీఆర్ఎస్ నేతలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారు
- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో ఉద్దండులైన న్యాయవాదులతో వాదించేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని
- బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలను నేను నా సొంత అక్కలుగానే భావించా
- బీఆర్ఎస్ నేతలకు దేవుడు జ్ఞానం ప్రసాదించాలి..
- "అక్కల క్షేమం కోరే చెబుతున్నా... వాళ్ల ఉచ్చులో పడొద్దు.
- 17 కోర్సులను ప్రవేశపెట్టబోతున్నాం
- అందుకే దేశంలో నిరుద్యోగం పెరుగుతోంది



**హైదరాబాద్, శుభ తెలంగాణ**

బీఆర్ఎస్ నేతలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రాజకీయ జీవితం ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. హరీశ్‌రావును కూడా గతంలో మంత్రిగా కాంగ్రెస్ చేయలేదా..? అని ప్రశ్నించారు. గురువారం నాడు తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో ఉద్దండులైన న్యాయవాదులతో వాదించేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. "బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలను నేను నా సొంత అక్కలుగానే భావించా. సీతక్కపై సోషల్ మీడియాలో అవమానించేలా మీమ్స్ పెడుతున్నారు. ఆదివాసీ ఆడబిడ్డను అవమానించినట్లు కాదా..? సొంత చెల్లెల్ని జైల్లో పెట్టినా ఢిల్లీ వెళ్లి రాజకీయ ఒప్పందం చేసుకున్న నీచులు వారు. అక్కా మీరు వాళ్ల ఉచ్చులో పడొద్దు. మీ ముందు కింద - మిగతా 3లో

# నేడు అసెంబ్లీకి జాబ్ క్యాలెండర్

- కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులపై సబ్ కమిటీ
- ధరణి నివేదికపై నేడు అసెంబ్లీలో చర్చ
- వయనాడ్‌కు సాయం.. క్యాబినెట్ ఆమోదం



**హైదరాబాద్, శుభ తెలంగాణ**

ఉద్యోగ నియామకాల కోసం రూపొందించిన జాబ్ క్యాలెండర్‌కు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం అసెంబ్లీలో ఈ వివరాలను ప్రకటించనున్నది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను రెవెన్యూ శాఖ మంత్రి - మిగతా 3లో

# అవమానంపై ఆగ్రహజ్వాల

- ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులు
- రేవంత్, భట్టి క్షమాపణకు డిమాండ్
- స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి నినాదాలు
- బీఆర్ఎస్ నిరసనపై మార్షల్స్ ప్రయోగం
- కీలకమైన తరుణంలో గాడి తప్పిన సభ
- సీఎం, డిప్యూటీ సీఎం వ్యాఖ్యలతో ముఖ్య బిల్లులపై పక్కదారి పట్టిన చర్చ
- మైక్ కోసం మహిళా ఎమ్మెల్యేలు సబిత, సునీత, కోవ లక్ష్మి అభ్యర్థన
- ఎమ్మెల్యేలపై శాసనసభ చిన్నచూపు
- అధికార పార్టీ నేతల అవహేళనలు
- 'చీఫ్ మినిస్టర్ డౌన్ డౌన్' అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నినాదాలు



## గనుల తవ్వకాల ప్రాంతాల్లో జల సంరక్షణపై దృష్టి పెట్టండి

**న్యూఢిల్లీ, శుభ తెలంగాణ**



గనుల తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాల్లో జల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. గురు వారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో బొగ్గు, లిగ్నైట్ గనుల వద్ద జలవనరుల గుర్తింపు, గనుల నుంచి వచ్చే నీటి సద్వినియోగం ద్వారా సవాళ్లను అవకాశాలుగా మార్చుకునే వీలుంటుందని - మిగతా 3లో




# తొలుత మేమే అమలు చేస్తాం..

- ఉద్యోగ నోటిఫికేషన్లకూ వర్తింపు
- వర్గీకరణకు ప్రతిపాదిస్తే నాడు నన్ను,
- సంపత్‌ను సభ నుంచి పంపించారు
- శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి
- ఇదివరకే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకూ వర్తింపజేస్తాం
- ఇందుకు కోసం అవసరమైతే ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తెస్తాం
- సుప్రీంది గొప్ప తీర్పు.. : సీఎం రేవంత్
- న్యాయం గెలిచింది: దామోదర
- అఫిడవిట్ ఇచ్చిన సీఎంకు కృతజ్ఞతలు: కడియం
- సీఎంకు స్వీట్లు తినిపించిన నేతలు

**హైదరాబాద్, శుభ తెలంగాణ**

సుప్రీంకోర్టు ధర్మాసనం అనుమతించినందున తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే అందరికంటే ముందు భాగాన నిలబడి షెడ్యూల్డు కులాల (ఎస్సీ) ఏబీసీడీ వర్గీకరణను అమలు చేసే బాధ్యత తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అవసరమైతే ఇదివరకే జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లకూ వర్గీకరణను వర్తింపజేయడానికి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి.. మాదిగ, ఉప కులాల సోదరులకు న్యాయం చేసే బాధ్యతన తీసుకుంటాం అని చెప్పారు. - మిగతా 3లో



# ధర్మమే గెలిచింది..

**న్యూఢిల్లీ, శుభ తెలంగాణ :** ఎస్సీ వర్గీకరణ కోసం అకుంఠిత దీక్షతో పోరాడామని, ఈ ప్రయాణంలో ఎందరినో కోల్పోయామని, చివరికి ధర్మమే గెలిచిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. ఏపీ, తెలంగాణలో వర్గీకరణను వెంటనే చేపడతారనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ పూర్తయ్యేదాక ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని కోరారు. ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లను అవసరం మేరకు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. తీర్పు తర్వాత సుప్రీంకోర్టు నుంచి బయటకు వచ్చిన మందకృష్ణ ఉద్వేగంతో కంటతడి పెట్టారు. ఆయన వెంట పెద్ద సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు మిఠాయిలు పంచుకున్నారు.

"న్యాయం, ధర్మం కోసం చేసిన పోరాటం గెలిచింది. 29 ఏళ్ల వయసులో ఉద్యమం ప్రారంభించా. ఒక జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు 30 ఏళ్లు ఎంతో తపించాం. మమ్మల్ని దెబ్బతీసేందుకు ఎన్నో కుట్రలు జరిగాయి. పలుకుబడి ఉన్న స్వార్థపరులు వెన్నుపోటు పొడిచే ప్రయత్నం చేశారు. అయినా, మేం సహనం కోల్పోలేదు. ఇవాళ విజయం సాధించాం. పోరాటంలో ప్రాణాలొదిలిన మాదిగ బిడ్డలకు దీనిని అంకితం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీ సీఎంగా ఉండగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకొచ్చింది చంద్రబాబు అని మంద కృష్ణ గుర్తు చేశారు.

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అనివార్యం**

ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అనివార్యమని మంద కృష్ణ తెలిపారు. "వర్గీకరణకు అనుకూలమని, సీఎం రేవంత్, కాంగ్రెస్ నేతలు అనేకసార్లు చెప్పారు. సుప్రీంకోర్టులో న్యాయవాదిని ఏర్పాటు చేశామని తెలిపారు. కర్ణాటకలోనూ వర్గీకరణ అమలు చేస్తారనే నమ్మకం ఉంది. దేశంలో రిజర్వేషన్ల చట్టం రెండో అడుగు వేయబోతోంది. రాజ్యాంగం అమల్లోకి వచ్చాక ఉమ్మడి రిజర్వేషన్ల విధానమే ఉంది. కొన్ని కులాలకే రిజర్వేషన్లు మళ్లీమళ్లీ దక్కాయి. ఇకపై మాత్రం ఆ ఫలాలు అన్ని వర్గాలు, వ్యక్తులు, కుటుంబాలకు అందుతాయి. రాజ్యాంగంలో అంబేడ్కర్ రిజర్వేషన్లు పొందుపరిచారు. వాటిని ముందుకు నడిపే ప్రక్రియను ఎమ్మార్పీఎస్ భుజానికెత్తుకుంది" అని అన్నారు. పదేళ్లకోసారి ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు ప్రభుత్వాల దగ్గర సిద్ధంగా ఉంటాయని.. కొత్తగా లెక్కలు చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్రాలు వర్గీకరణను చేపట్టాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. ఇప్పుడు అమలు చేయకుంటే సుప్రీం కోర్టు తీర్పునకు అన్యాయం చేసినట్టేనని వ్యాఖ్యానించారు. ఒకటి, రెండ్రోజులు ఢిల్లీలోనే ఉండి పెద్దలను కలిసి కృతజ్ఞతలు చెబుతానని మంద కృష్ణ వివరించారు. "హైదరాబాద్ వెళ్లాక అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి తేదీని ప్రకటించి విజయోత్సవ సభ, సహకరించిన వారికి అభినందన సభ నిర్వహిస్తాం. ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను హైదరాబాద్‌కు తీసుకురావడంలో, వర్గీకరణను ముందుకు తీసుకెళ్లడానికి కమిటీ ఏర్పాటులో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎంతో చొరవ చూపారు. వారందరినీ కలుస్తా. విజయోత్సవ, అభినందన సభలకు రావాలని కోరుతా" అని మందకృష్ణ తెలిపారు.

**ఇది ఒకరి గెలుపు కాదు.. ఒకరి ఓటమి కాదు..**

ఇది ఒకరి గెలుపు కాదు.. ఒకరి ఓటమి కాదని, సోదర వర్గమైన మాలలు పరిస్థితిని అర్థం చేసుకోవాలని, అడ్డంకులు సృష్టించొద్దని మంద కృష్ణ విజ్ఞప్తి చేశారు. "న్యాయమైన వాటా కోసమే తప్ప రిజర్వేషన్ ఫలాలన్నీ మాదిగలే తీసుకోవాలని నేను పోరాటం చేయలేదు. మాదిగల కంటే వెనకబడిన ఉప కులాలు ఉంటే వారి వాటా వారికి అందాలి. ఎక్కడ ఏ వర్గానికి, ఏ తెగకు అన్యాయం జరిగినా అక్కడ వర్గీకరణ అమలు చేయవచ్చన్న కోణంలో సుప్రీం కోర్టు తీర్పుని మనం చూడాలి" అని మందకృష్ణ తెలిపారు. "2004లో వర్గీకరణను రద్దు చేయకపోతే మన ఉద్యమాలు మరోలా ఉండేవి. 20 ఏళ్లలో ఉమ్మడి ప్రయోజనాల కోసం ఎన్నో పోరాటాలు చేసేవాళ్లం. దళిత, గిరిజన, బహుజన వర్గాల హక్కులను సాధించేవాళ్లం. దురదృష్టవశాత్తు 2004 నుంచి మా శక్తినంతా వర్గీకరణ మీదనే కేంద్రీకరించాల్సి వచ్చింది. గుండె జబ్బులున్న పిల్లల కోసం పోరాడితే ఆరోగ్య శ్రీ వచ్చింది. వికలాంగుల కోసం పోరాడితే పింఛన్లు పెరిగినయ్. ఇలా ఒకటి రెండు కాకుండా పూర్తిస్థాయిలో ఉద్యమిస్తే ఎన్నో సాధించేవాళ్లం. ప్రస్తుతం ప్రభుత్వ రంగ సంస్థల్లో రిజర్వేషన్ల పరిధి తగ్గిపోతున్నది. ప్రైవేట్ రంగం పెరిగిపోతున్నది. ఈ రంగంలోని అంశాలను ఎజెండాగా చేసుకుని భవిష్యత్తులో దళిత, గిరిజన, బీసీలు ముందుకు నడవాల్సిన అవసరం ఉంది. బడ్జెట్‌లో న్యాయం కోసం పోరాడుదాం. భిన్నాభిప్రాయాలు, అవరోధాలు లేకుండా పనిచేద్దాం. అట్రాసిటీ చట్టం రద్దు కాకుండా కాపాడుకున్నట్లే భవిష్యత్తులో కలిసి పోరాడుదాం" అని మంద కృష్ణ పిలుపునిచ్చారు.

**మోదీ, వెంకయ్య సహా ఎందరో సహకారం..**
**అందరికీ ధన్యవాదాలు**

తమను ఎందరో పెద్దలు, భిన్న రాజకీయ ఆలోచనలున్న నాయకులు సమర్థించారని మంద కృష్ణ తెలిపారు. "యావత్ సమాజం మాదిగ దండోరాకు అండగా నిలిచారు. 30 ఏళ్లుగా నావెంట ఉన్న సహచరులు, నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. ఒక పోరాటం విజయం సాధించింది అంటే అందుకు ప్రజాస్వామ్యవాదులు, పెద్దలు, మీడియా సంపూర్ణ సహకారం వల్లనే. పెద్దలు వెంకయ్యనాయుడు అండగా నిలిచారు. కిషన్‌రెడ్డి భుజానికెత్తుకున్నారు. రఘునందన్‌రావు, బండి సంజయ్, ఈటల రాజేందర్.. ఇలా దక్షిణాదికి చెందిన బీజేపీ పెద్దలంతా సహకరించారు. న్యాయాన్ని బతికించేందుకు, పేద వర్గాలకు అండగా నిలిచేందుకు ఇచ్చిన తీర్పుగా దీనిని మేం భావిస్తున్నాం" అని అభివర్ణించారు.

**1996 నుంచి 'ఆంధ్రజ్యోతి' మా ఉద్యమంలో ఉంది.**

ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో 'ఆంధ్రజ్యోతి'ది కీలక పాత్ర అని మందకృష్ణ మాదిగ తెలిపారు. 1996 నుంచి మాదిగ దండోరా ఉద్యమం ప్రతి దశలోనూ తమ వెన్నంటి నిలిచిందన్నారు. మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాటంలో వెలకట్టలేని మద్దతు ఇచ్చి.. తాము విజయం సాధించడంలో విశేష తోడ్పాటు అందించిందని కొనియాడారు.

**చంద్రబాబు చేసిన చట్టమే నడిపించింది..**

"మా పోరాటం ముందుకునడిచి విజయం దక్కిందంటే చంద్రబాబు తెచ్చిన చట్టమే కారణం. నాడు ఆయన వర్గీకరణ చేయకపోతే వేలాది ఉద్యోగాలు వచ్చేవి కాదు. విద్యావకాశాలు దక్కేవి కాదు. చంద్రబాబు చేసిన చట్టాన్నే సుప్రీం కోర్టు సమర్థించింది. ఆయన ఎప్పుడూ న్యాయం, ధర్మం వైపే ఉంటారని మరోసారి రుజువైంది. సుప్రీం తీర్పు చంద్రబాబుకే గర్వకారణం. ఈ సమయంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉండడం మా జాతి భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది. చంద్రబాబు స్థానంలో వైఎస్ జగన్ ఉంటే ఏపీలో వర్గీకరణ అమలయ్యేది కాదేమో?" అని మంద కృష్ణ వ్యాఖ్యానించారు.

# వయసు మళ్లిన నేతలున్న రాజకీయ వ్యవస్థ ఇది

**ఢిల్లీ:** ప్రపంచంలో యువకులు అత్యధికంగా ఉన్నది భారత్‌లోనే. మరి వయస్సు పైబడిన వారు ఎక్కువగా ఉన్నది ఏ రంగంలో అంటే టక్కున గుర్తొచ్చేది రాజకీయాలే. ఇదే అంశాన్ని లేవనెత్తారు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా గురువారం ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల బరిలో నిలిచేందుకు అభ్యర్థుల కనీస వయసు ప్రస్తుతం 25 ఏళ్లుగా ఉంది. "మన దేశంలో యువత ఎక్కువ సంఖ్యలో ఉంది. కానీ 35 ఏళ్ల కంటే తక్కువ వయసున్న జనాభా 65 శాతంగా ఉంది. 25 ఏళ్ల లోపువారు 50 శాతం ఉన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నికైన లోక్‌సభలో 40 ఏళ్లలోపు వారు 26 శాతం మంది ఉన్నారు. ప్రస్తుత లోక్‌సభలో 12 శాతం మాత్రమే ఉన్నారు. వయసు మళ్లిన నేతలతో ఉన్న యువ



దేశం మనది. యువ నాయకులతో ఉన్న దేశంగా మారాలి. అందుకోసం కేంద్రానికి ఓ సూచన చేస్తున్నా. ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయసు 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలి. అప్పుడే ప్రజాసమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయి" అని చద్దా పేర్కొన్నారు.

**సరదా సంభాషణ..**

రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌కు రాఘవ్ చద్దాకు మధ్య సభలో ఆసక్తికర సంభాషణ జరిగింది. యువ వయసులో రాఘవ్ చద్దా(35) సమస్యలపై సభలో ప్రస్తావించడాన్ని జగదీప్ ధన్‌ఖర్ కొనియాడారు. దీనిపై సరదాగా స్పందించిన జగదీప్.. ఇంత చిన్న వయసులో లోక్‌సభలో అడుగుపెట్టాలనుకుంటున్నారా అని సరదాగా ప్రశ్నించారు. తనకు ముందునుంచే రాజకీయాలంటే ఆసక్తి ఎక్కువని.. యువత ఈ రంగాన్ని చెడు వృత్తిగా భావించి దూరంగా ఉంటోందని రాఘవ్ అన్నారు. యువత ధోరణిలో మార్పు వచ్చి చట్టసభల్లో వారి సంఖ్య పెరిగినప్పుడే దేశం మరింత జోరుగా అభివృద్ధిబాటలో పయనిస్తుందని చద్దా అభిప్రాయపడ్డారు.

# ఇది మాటలకందని మహా విషాదం

**తిరువనంతపురం:** వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధిత కుటుంబాలను, స్థానికులను పరామర్శించిన అనంతరం కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో కలిసి ఆ పార్టీ నేత ప్రియాంక గాంధీ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. బాధితులను కలిసి వారితో రోజంతా గడిపామని, ఇది మాటలకు అందని మహా విషాదమని చెప్పారు. ప్రజల బాధలను చూసి చలించిపోయామని, ఇక్కడి పరిస్థితి చూస్తుంటే వారెంతగా నలిగిపోయారో మనం ఊహించవచ్చని వ్యాఖ్యానించారు. బాధితులకు భరోసా, ధైర్యాన్ని ఇచ్చేందుకే తాము ఇక్కడకు వచ్చామని తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లోనూ విపత్తు సంభవించిందని అన్నారు. ఈ ప్రమాదంలో ఆప్తులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను ఎలా ఆదుకోవాలనే దానిపై తాము శుక్రవారం కూలంకషంగా చర్చిస్తామని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఇక కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో మృతిచెందిన వారి సంఖ్య 288కి చేరుకుంది.

అయితే ప్రమాదానికి కేంద్ర స్థానమైన చూర్‌మలాలో అంతకుముందు గురువారం మధ్యాహ్నం రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. మెప్పాడిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో బాధితులను కలుసుకున్నారు. అక్కడ నుంచి డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజీకి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన రెండు రిలీఫ్ క్యాంప్‌లను సందర్శించి బాధితులను పరామర్శించారు. రాహుల్, ప్రియాంకలతో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు.

కొండచరియలు విరిగిపడటంతో కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలోని రెండు గ్రామాలు తుడిచిపెట్టుకుపోవడంతో ఆత్మీయులను కోల్పోయిన బాధలో బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వారికి భరోసానివ్వడానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆగస్టు 1న వయనాడ్‌లో పర్యటించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా వయనాడ్ పర్యటన వాయిదా పడిన ఒక రోజు తర్వాత రాహుల్, ప్రియాంక గురువారం మధ్యాహ్నం కేరళకు



చేరుకున్నారు. ఇరువురు నేతలు కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలను సందర్శించారు. ఇరువురు ఉదయం 9.30కు కన్నూర్ విమానాశ్రయంలో దిగి రోడ్డు మార్గంలో వయనాడ్‌కు వెళ్లారు. మధ్యాహ్నానికి చూరల్‌మల చేరుకున్నారు. వీరి వెంట ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, అలప్పుజా ఎంపీ కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు. కొండచరియలు విరిగిపడిన ప్రదేశంతో పాటు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజ్, మెప్పాడిలోని రెండు సహాయ శిబిరాలనూ సందర్శించారు. చూరల్‌మలలో ఒక్కచోటే 250 మందికి పైగా మరణించగా.. 200 మంది గాయపడ్డారు. జులై 30 తెల్లవారుజామున వయనాడ్‌లోని ముండక్కై, చురల్‌మలలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి విధ్వంసం సృష్టించాయి. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మృతదేహాలపై పడ్డ బండరాళ్లను అడ్డుతొలగించడానికి యంత్రాలసాయంతో సహాయక చర్యలు చేపట్టారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలుపొందిన రాహుల్ గాంధీ 2024 ఎన్నికల్లో కూడా ఇక్కడి నుంచి మళ్లీ గెలుపొందారు. అయితే ఆయన గత ఎన్నికల్లో యూపీలోని రాయబరేలి నుంచీ పోటీ చేశారు. ఒక సీటును వదులుకోవాల్సి రావడంతో రాహుల్.. వయనాడ్ సీటుకి రాజీనామా చేశారు. ఈ ఎంపీ స్థానంలో ప్రియాంక గాంధీ పోటీ చేయాలని భావిస్తున్నారు.

**రెస్క్యూ సిబ్బందికి సవాళ్లు..**

కొండచరియలు విరిగిపడటంతో భారీ వృక్షాలు సైతం గ్రామాలపైకి వచ్చాయి. దీంతో వాటిని తొలగించేందుకు భారీ యంత్రాలు అవసరమని రెస్క్యూ సిబ్బంది తెలిపారు. భారీ యంత్రాలతోనే సెర్చ్ ఆపరేషన్‌లో పురోగతి సాధించగలమని ఆయన అన్నారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో ఆర్మీ, నేవీ, ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసు, ఫైర్ అండ్ రెస్క్యూ, ఇతర బలగాలతో సహా 1,600 మందికి పైగా రెస్క్యూ వర్కర్లు సహాయక చర్యల్లో పాల్గొన్నారని కేరళ రెవెన్యూ శాఖ మంత్రి రాజన్ తెలిపారు.

## ఇళ్లకు తిరిగి వెళ్తామంటూ మణిపూర్‌లో నిర్వాసితుల నిరసన..

### టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించిన పోలీసులు




**ఇంఫాల్:** తమ ఇళ్లకు తిరిగి వెళ్తామంటూ మణిపూర్‌లోని నిర్వాసితులు నిరసన చేపట్టారు. బ్యానర్లు, ప్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం నివాసం వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో నిరసనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ షెల్స్, రబ్బరు బుల్లెట్స్‌ను పోలీసులు ప్రయోగించారు. ఇంఫాల్ లోయలో ఆధిపత్యమున్న మైతీ, కొండ ప్రాంతాలకు చెందిన కుకీల మధ్య 2023 మేలో జాతి హింస చెలరేగింది. ఈ నేపథ్యంలో మోరేలోని ఇళ్ల నుంచి పారిపోయిన నిర్వాసితులు ఇంఫాల్‌లోని అకంపత్‌లో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాల్లో నివసిస్తున్నారు. కాగా, ఏడాదికిపైగా కఠోర పరిస్థితుల్లో రిలీఫ్ క్యాంపుల్లో జీవిస్తున్న నిర్వాసితులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని భావిస్తున్నారు. దీని కోసం గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తమకు భద్రత కల్పించాలని, తాము పోగొట్టుకున్న వాటిని తిరిగి పొందేందుకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు నిర్వాసితులు ర్యాలీగా సీఎం బంగ్లా వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో భారీగా మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. నిరసనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ షెల్స్, రబ్బరు బుల్లెట్స్‌ను ప్రయోగించారు. ఈ సంఘటనలో పది మంది నిర్వాసితులతోపాటు సమీపంలోని స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఊపిరాడక స్పృహతప్పి పడిపోయారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## జులై 30న కేరళకు రెడ్ అలర్ట్ జారీ చేశాం



కేరళకు జులై 30 తెల్లవారుజామున రెడ్ అలర్ట్‌ను ప్రకటించామని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వర్షాలకు సంబంధించి ఎప్పటికప్పుడు క్రమపద్ధతిలో సూచనలు... హెచ్చరికలు జారీ చేస్తూనే ఉందన్నారు. జులై 30న రెడ్ అలర్ట్ జారీ చేశామని, అదే రోజు కొండచరియలు విరిగిపడ్డాయన్నారు. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లకూ హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాయనాడ్‌లో ప్రకృతి వైపరీత్యం సంభవించే అవకాశముందని కేంద్రం హెచ్చరించినా కేరళ ప్రభుత్వం పట్టించుకోలేదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నిన్న (జూలై 31) ఆవేదన వ్యక్తం చేశారు. జూలై 30 ఉదయం వాయనాడ్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వాయనాడ్‌లో ప్రకృతి వైపరీత్యంపై కేంద్రం ముందే హెచ్చరించినట్లు అమిత్ షా తెలిపారు. అయితే వాతావరణ శాఖ కేవలం ఆరెంజ్ అలర్ట్ మాత్రమే జారీ చేసిందని సీఎం విజయన్ అన్నారు. ఈ నేపథ్యంలో ఐఎండీ చీఫ్ వివరణ ఇచ్చారు.

## లెబనాన్‌ను వీడండి...



లెబనాన్ పర్యటనకు రావొద్దంటూ అక్కడి భారత రాయబార కార్యాలయం నేడు భారత పౌరులకు హెచ్చరిక జారీ చేసింది. భారతీయులు ఎవరూ ఈ దేశానికి రావొద్దని సూచించింది. అలాగే లెబనాన్‌లో ఉన్న భారతీయులు కూడా వెళ్లిపోవాలని పేర్కొంది. తప్పనిసరి పరిస్థితుల్లో ఇక్కడే ఉండాల్సిన పరిస్థితి వస్తే, అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. పశ్చిమాసియాలో తాజా పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఈ హెచ్చరికలు జారీ చేసింది. తదుపరి ప్రకటన వచ్చే వరకు భారతీయులు ఎవరూ లెబనాన్‌కు రావొద్దని పేర్కొంది. ఏదైనా అవసరమైతే ఈమెయిల్ ఐడీ ద్వారా లేదా ఎమర్జెన్సీ ఫోన్ నంబర్ o96176860128 ద్వారా బీరుట్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించింది.

## కాంగ్రెస్ హయాంలో ఒక్క కిలోమీటర్‌కూ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ ఏర్పాటు చేయలేదు




58 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కేవలం ఒక కిలోమీటర్ ట్రాక్‌కు కూడా వారు ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ నెలకొల్పలేదని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ అన్నారు. ప్రయాణీకుల భద్రతను గాలికొదిలేసిన వారు ఇప్పుడు సభలో అరుపులతో గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అశ్వనీ వైష్ణవ్ గురువారం లోక్‌సభలో మాట్లాడుతూ విపక్ష సభ్యుల తీరును ఎండగట్టారు. మమతా బెనర్జీ రైల్వే మంత్రిగా పనిచేసిన సమయంలో రైలు ప్రమాదాలు 0.24 శాతం నుంచి 0.19 శాతానికి తగ్గాయని చెప్పగానే బల్లలు చరిచారని, తాము రైలు ప్రమాదాలను 0.19 శాతం నుంచి 0.3 శాతానికి తగ్గించినా తమను నిందిస్తున్నారని, ఈ రకంగా దేశాన్ని నడపగలమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో తన ట్రోల్ ఆర్మీతో తప్పుడు విషయాలను ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ తన దుష్ప్రచారంతో రైల్వేల్లో ప్రతిరోజూ ప్రయాణించే 2 కోట్ల మంది ప్రజల గుండెల్లో గుబులు రేపుతోందని, ప్రయాణీకులను భయపెట్టడమే ఆ పార్టీ ఉద్దేశమా అని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ప్రశ్నించారు. రైళ్లలో మూడింట రెండు వంతుల నాన్ ఏసీ కోచ్‌లు, మూడోవంతు ఏసీ కోచ్‌లు ఉంటాయని, జనరల్ కోచ్‌లకు పెరిగిన డిమాండ్ దృష్ట్యా ప్రతి మెయిల్, ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో కనీసం 4 జనరల్ కోచ్‌లు ఉండేలా చూస్తామని చెప్పారు. ఇందుకోసం 2500 జనరల్ కోచ్‌లు త్వరలో సిద్ధమవుతాయని మంత్రి తెలిపారు.

# తొలుత మేమే అమలు చేస్తాం..



-మొదటిపేజీ తరువాయి

వర్గీకరణ అత్యంత ప్రధానమైన అంశం అని.. దీనికి సభ ఏకాభిప్రాయానికి రావాలని, మాదిగ, మాదిగ ఉప కులాలకు సంపూర్ణంగా సహకరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున నేను విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు విపక్షాల నుంచి అభిప్రాయాలు తీసుకుంటాం అని చెప్పారు. షెడ్యూల్డు కులాలను ఏబీసీడీ గ్రూపులుగా వర్గీకరించడానికి గురువారం సుప్రీంకోర్టు ధర్మాసనం అనుమతించింది. ఆ మేరకు సుప్రీం ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం శాసనసభలో సీఎం ఓ ప్రకటన చేశారు. “ఎస్సీ రిజర్వేషన్లలో ఏబీసీడీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉప కులాలకు సంబంధించిన యువకులు కొన్ని దశాబ్దాల నుంచి పోరాటాలు చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నుంచి 27 ఏళ్లుగా జరుగుతున్న వర్గీకరణ పోరాటానికి ఇప్పుడు అనుకూల తీర్పు వచ్చింది. అప్పట్లో ఇదే శాసనసభలో మాదిగ, ఉపకులాల వర్గీకరణ కోసం వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తే నాతో పాటు ఆనాటి శాసన సభ్యుడు సంపత్‌కుమార్‌ను సభ నుంచి బహిష్కరించారు. ఏబీసీడీ వర్గీకరణపై ప్రధానమంత్రిని కలవడానికి గత ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళతామని చెప్పి, తీసుకెళ్లకుండా మాదిగ సోదరులను మోసం చేసింది. 2023 డిసెంబరు 3న మా ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకున్నాక మా ఉప ముఖ్యమంత్రి సూచన మేరకు.. మాజీ ఉప ముఖ్యమంత్రి, ప్రస్తుత మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో మా శాసనసభ్యులు, అడ్వొకేట్ జనరల్ బృందాన్ని ఢిల్లీకి పంపాం. సుప్రీం కోర్టు న్యాయ కోవిదులతో చర్చించాలని చెప్పాం. సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించింది. ఆ మేరకు సుప్రీంకోర్టు మాదిగ, మాదిగ ఉప కులాల వర్గీకరణకు అనుకూలమైన తీర్పు ఇచ్చింది” అని రేవంత్‌రెడ్డి వివరించారు. సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి తాను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు చాలా గొప్పదని, ఇంత ప్రధానమైన అంశం ప్రస్తావనకు వచ్చిన సమయంలో ప్రతిపక్ష నేత కేసీఆర్ సభలో లేరు అని పేర్కొన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ఈ రోజు న్యాయం, ధర్మం గెలిచిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం తరపున అఫిడవిట్ ఇప్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మందుల సామేలు, వేముల వీరేశం, లక్ష్మీకాంతరావు తీర్పు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సభలో ఈ అంశంపై మాట్లాడడానికి విపక్ష సభ్యులకు స్పీకర్ ప్రసాద్‌కుమార్ అనుమతించారు. కాగా అంతకుముందు సుప్రీం తీర్పు అనంతరం మంత్రి దామోదర, ఎమ్మెల్యే కడియం, ఇతర ఎమ్మెల్యేలు సీఎం చాంబర్‌లో రేవంత్‌ను కలిసి డప్పు దరువులతో కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు మిఠాయిలు తినిపించారు.

**వర్గీకరణ తీర్మానం కాపీని కేసీఆరే మోదీకి ఇచ్చారు: హరీశ్**

సుప్రీం కోర్టు ?తీర్పును స్వాగతిస్తున్నామని, ఇది చాలా హర్షణీయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే 2014 నవంబరు 29న ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా శాసనసభలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపించామని చెప్పారు. తీర్మానం కాపీని కేసీఆరే స్వయంగా మోదీకి ఇచ్చారన్నారు. వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చినందున వెంటనే కార్యాచరణను చేపట్టి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 70 ఏళ్లుగా సాగుతున్న వర్గీకరణ పోరాటానికి ప్రధాని మోదీ మద్దతిచ్చారని బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఇది చరిత్రాత్మకమైన తీర్పు అని, చాలా సంతోషంగా ఉందని చెప్పారు. సుప్రీం కోర్టు ధర్మాసనాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మజ్లిస్ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు.

# నేడు అసెంబ్లీకి జాబ్ క్యాలెండర్

-మొదటిపేజీ తరువాయి

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు వివరించారు. జాబ్ క్యాలెండర్‌పై అసెంబ్లీలో చర్చించి చట్టబద్ధత కల్పిస్తామన్నారు. ప్రతిపక్ష నేతలు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిన ఉద్యోగాలకు సంబంధించి ఆర్డినెన్స్ తీసుకొచ్చి అయినా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారు. నిరుద్యోగులే ఉద్యోగ నోటిఫికేషన్లు వాయిదా వేయాలని కోరుతున్నారని చెప్పారు. జీవో 317, జీవో 46, 2008 డీఎస్సీ బాధితులకు ఉద్యోగాలు కల్పించే అంశంపై సబ్ కమిటీ ఇప్పటికే పలు దఫాలుగా అధికారులతో చర్చలు జరిపిందన్నారు. కచ్చితంగా వాటిని పూర్తి చేస్తామన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వీటికి సంబంధించిన విధివిధానాల రూపకల్పన కోసం ముగ్గురు మంత్రులతో కూడిన క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కమిటీలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఉంటారని వెల్లడించారు. ఈ కమిటీ నెలలోపే నివేదిక ఇస్తుందని చెప్పారు. ధరణిపై నియమించిన కమిటీ నివేదిక ఇచ్చిందని, శుక్రవారం అసెంబ్లీలో ఈ అంశంపై స్వల్పకాలిక చర్చ ఉంటుందని తెలిపారు. హుస్నాబాద్ కాలువలకు సంబంధించి రూ.437 కోట్ల బడ్జెట్ ఆమోదించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, క్యాబినెట్ మంత్రులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే సీజన్‌లోపు గౌరవెల్లి ద్వారా నీరు అందిస్తామని చెప్పారు. పంచాయతీ రాజ్ ఎన్నికలకు సంబంధించి రెండుమూడు రోజుల్లో ఓటరు జాబితా విడుదల చేస్తారని, అనంతరం బీసీ కులగణన చేస్తామని పేర్కొన్నారు.

**క్యాబినెట్ నిర్ణయాలు**

కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన విషాదంపై క్యాబినెట్ సంతా పం తెలిపింది. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని నిర్ణయం తీసుకున్నది.

క్రీడాకారులు ఈషా సింగ్, నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్‌లో తలా 600 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయింపు. నిఖత్ జరీన్‌కు, సిరాజ్‌కు గ్రూప్-1 స్థాయి ఉద్యోగాలు.

ఇటీవల విధి నిర్వహణలో మరణించిన ఇంటెలిజెన్స్ డీజీ రాజీవ్ రతన్ కుమారుడు హరి రతన్‌కు మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం. విధి నిర్వహణలో చనిపోయిన అడిషనల్ డీజీ పీ మురళి కుమారుడికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం.

ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి ఇటీవల రాష్ట్ర గవర్నర్ ప్రభుత్వానికి పంపిన ఫైల్‌పై చర్చించి.. మరోసారి కోదండరాం, అమీర్ అలీఖాన్ పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపించాలని నిర్ణయం.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. రెండో విడతగా చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. అవసరమైతే ఇథనాల్, విద్యుత్తు ఉత్పత్తికి అకడి ఫ్యాక్టరీల్లో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘానికి సూచించిన క్యాబినెట్.

మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని శామీర్‌పేట చెరువు నింపి, అకడి నుంచి జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హి మాయత్ సాగర్‌కు తరలించేందుకు మం త్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 15 టీఎంసీలను తరలిస్తారు. అందులో 10 టీఎంసీలతో హైదరాబాద్‌లో చెరువులు నింపడంతోపాటు మూసీలో తాజా ప్రవా హం ఉండేలా చర్యలు. మిగతా 5 టీఎంసీల నీటిని హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించాలని నిర్ణయం.

ధరణి పోర్టల్‌ను భూమాతగా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. పైలట్ ప్రాజెక్టుగా నాగార్జునసాగర్‌లోని ఓ మండలాన్ని ఎంపిక చేసినట్టు తెలిసింది. ఓఆర్ఆర్ వరకు జీహెచ్ఎంసీని విస్తరించాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఈ ప్రక్రియ కోసం ఏర్పాటు చేసిన సబ్ కమిటీలో మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ ఉన్నట్టు సమాచారం.

# కేసీఆర్‌కు రాజకీయ జీవితం ఇచ్చిందే కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

కూర్చో కూడదనే కేసీఆర్ సభకు రావడం లేదు. మైక్ ఇస్తే శాపనార్థాలు.. ఇవ్వకపోతే పోడియం దగ్గర నిరసనలు చేస్తున్నారు. నేను చెల్లెలు జైల్లో ఉంటే రాజకీయాల కోసం బజార్‌లో తిరిగేవాడిని కాదు. దొర పన్నిన కుట్రలో మా అక్కలు బందీ అయ్యారు” అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**బీఆర్ఎస్ నేతలకు దేవుడు జ్ఞానం ప్రసాదించాలి..**

“అక్కల క్షేమం కోరే చెబుతున్నా... వాళ్ల ఉచ్చులో పడొద్దు. దళిత బిడ్డలు సంతోషపడే రోజు వస్తే నిలబడాల్సిన అవసరం ఉంది. కానీ ప్రధాన ప్రతిపక్షం వాకౌట్ చేసి వెళ్లిపోయింది. అందుకే వాళ్ల నుంచి ఏమైనా ఆశిస్తే.. కుక్క తోక పట్టుకుని గోదారి ఈదినట్టే. వాళ్లకు దేవుడు జ్ఞానం ప్రసాదించాలని కోరుకుంటున్నా. సాయంత్రం స్కిల్స్ యూనివర్సిటీ భూమిపూజకు రావాల్సిందిగా అందరినీ కోరుతున్నా. బీఆర్ఎస్ నేతలకు రాజకీయ ప్రయోజనం తప్ప.. ప్రజల ప్రయోజనం పట్టదు. రైతు రుణమాఫీపై చర్చ జరగకూడదని బీఆర్ఎస్ నేతలు ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారు. స్కిల్స్ యూనివర్సిటీపై చర్చ జరగకూడదని అడ్డుకోవాలని చూస్తున్నారు” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వర్గీకరణపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు..**

మరోవైపు.. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు మాదిగ, మాల ఉప కులాలకు వర్గీకరణకు వాయిదా తీర్మానం ఇస్తే గత ప్రభుత్వం సంపత్ కుమార్‌ను సస్పెండ్ చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 23న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, దామోదర రాజనర్సింహ అడ్వకేట్ జనరల్‌ను సుప్రీంకోర్టుకు పంపించారని అన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టులో న్యాయ నిపుణులతో వాదనలు వినిపించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.



**మా ప్రయత్నం ఫలించింది..**

తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఇప్పుడు అమల్లో ఉన్న ఉద్యోగ నోటిఫికేషన్‌లో కూడా మాదిగ, మాల ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని అన్నారు. ఇందుకోసం అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకువస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు.

**అందుకే దేశంలో నిరుద్యోగం పెరుగుతోంది**

వృత్తి నైపుణ్యం లేకపోవడం వల్ల దేశంలో నిరుద్యోగం పెరుగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అందుకే అందరికీ అన్ని రకాల నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేబోతున్నామని ప్రకటించారు. ఆనాడు జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు తీసుకువచ్చి.. వ్యవసాయం, విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని సీఎం వ్యాఖ్యానించారు. రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. గురువారం నాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.

**నైపుణ్యం ఉన్నవారి కొరత ఉంది..**

దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్సహించారని వివరించారు. దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చారని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌లో ఐటీ రంగ అభివృద్ధికి ఆనాడు రాజీవ్ గాంధీ పునాదులు వేశారని గుర్తుచేశారు. ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా మన విధానాల్లో కూడా ఆ మార్పులు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచంలో నైపుణ్యం ఉన్నవారి కొరత ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

**17 కోర్సులను ప్రవేశపెట్టబోతున్నాం**

“యంగ్ ఇండియా పత్రిక మహాత్మాగాంధీ మొదలు పెట్టారు. మహాత్మాగాంధీ స్ఫూర్తితో యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోబోతున్నాం. లక్షలాదిమంది యువతకు ఉపాధి కల్పించడమే స్కిల్స్ యూనివర్సిటీ ఉద్దేశం. స్కిల్స్ యూనివర్సిటీపై ప్రధాన ప్రతిపక్ష నాయకులు సూచనలు ఇస్తే సంతోషించేవాళ్లం. కానీ వారు సభకు రాలేదు.. వచ్చిన వారు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. స్కిల్స్ యూనివర్సిటీలో 17 కోర్సులను ప్రవేశపెట్టబోతున్నాం. స్కిల్స్ యూనివర్సిటీలో కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ అందించాలని నిర్ణయం తీసుకున్నాం. ఏడాదికి రూ.50వేలు నామమాత్రపు ఫీజుతో కోర్సుల శిక్షణ అందించనున్నాం. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఉచితంగా అందిస్తాం. ఈరోజు సాయంత్రం స్కిల్స్ యూనివర్సిటీకి భూమిపూజ చేసుకోబోతున్నాం. ఈ సంవత్సరం 6కోర్సులకు రెండువేల మందికి అడ్మిషన్స్‌కు అవకాశం ఇస్తున్నాం. శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చేందుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయి. భవిష్యత్‌లో జిల్లాల్లోనూ కళాశాలలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే ఆలోచన చేస్తున్నాం” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## గనుల తవ్వకాల ప్రాంతాల్లో జల సంరక్షణపై దృష్టి పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీశ్ చంద్ర దూబే, ఆ శాఖ కార్యదర్శి అమృత్‌లాల్ మీనా పాల్గొన్నారు. అనంతరం బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో పది కీలక బొగ్గు గనులకు అనుమతి పత్రాలను కిషన్‌రెడ్డి అందజేశారు. ఈ గనుల్లో 2,395 మిలియన్ టన్నుల నిల్వలున్నాయని.. వీటి ద్వారా ఏడాదికి రూ.166.36కోట్ల ఆదాయం వచ్చే అవకాశముందన్నారు. తొలుత కిషన్‌రెడ్డిని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. భారత్-ఆస్ట్రేలియా మధ్య బొగ్గు, ఖనిజాలకు సంబంధించి జరిగిన ఒప్పందాలు, పరస్పర సహకారం తదితర అంశాలపై వీరు చర్చించారు.

## అవమానంపై ఆగ్రహజ్వాల

**హైదరాబాద్ , శుభ తెలంగాణ:** బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యుల పట్ల అనుచితంగా, అగౌరవంగా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ ఎమ్మెల్యేల నిరసనలతో అసెంబ్లీ హోరెత్తింది. నినాదాలు, నిరసనలతో మార్మోగింది. గురువాం అసెంబ్లీ ఉదయం 10.07 గంటలకు ప్రారంభం కాగా.. ఎమ్మెల్యే సబితపై సీఎం రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ సభ్యులంతా నల్లబ్యాడ్జీలు ధరించి సభకు హాజరయ్యారు. సీఎం రేవంత్ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ అంశంలో సబితాఇంద్రారెడ్డికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని పదే పదే స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినా ఆయన స్పందించలేదు. తొలుత బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి తమ సీట్ల నుంచి లేచి పోడియం ముందుకు వెళ్లి నిరసన తెలిపారు. అయినా స్పీకర్ పట్టించుకోకపోవటంతో బీఆర్ఎస్ సహచర ఎమ్మెల్యేలు సైతం లేచి పోడియంలోకి వెళ్లారు. మహిళా ఎమ్మెల్యేలు స్పీకర్‌కు ఎదురుగా నిలబడి నిరసన తెలియజేయగా, ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోడియం ఎదుటే బైఠాయించారు. సీఎం డౌన్‌డౌన్ అని నినాదాలు చేశారు. హరీశ్‌రావు, కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇలా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా సబితఇంద్రారెడ్డికి మైక్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది కాంగ్రెస్ సభనా, కౌరవ సభానా అని ప్రశ్నించారు. ఒక దశలో స్పీకర్‌కు హరీశ్‌రావు దండం పెట్టి మరీ మైక్ ఇవ్వాలని అభ్యర్థించారు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడితేనే మైక్ ఇస్తానని, సబిత అంశంపై మాట్లాడేందుకు మైక్ ఇచ్చేది లేదని స్పీకర్ స్పష్టంచేశారు. ఎస్సీ వర్గీకరణపై మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడిన తర్వాత బీఆర్ఎస్‌కు మైక్ ఇస్తానని చెప్పారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వారి సీట్ల వద్దకు వెళ్లి కూర్చున్నారు. రాజనర్సింహా స్పీచ్ పూర్తయ్యాక బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వకుండా, కడియం శ్రీహరికి మైక్ ఇచ్చారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు మళ్లీ వెల్‌లోకి దూసుకెళ్లారు. తర్వాత హరీశ్‌రావుకు అవకాశం ఇచ్చిన స్పీకర్.. అర్ధాంతరంగా మైక్ కట్ చేశారు. దీంతో మళ్లీ సభలో గందరగోళం నెలకొన్నది. ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సబిత, సునీత, కోవ లక్ష్మి సభలోనే నిల్చొని తమ నిరసన తెలిపారు.

**నాలుగున్నర గంటలు నిల్చొనే నిరసన**

క్లారిఫికేషన్ ఇచ్చుకొనేందుకు మైక్ ఇవ్వాలని స్పీకర్‌ను సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి కోరగా.. ఆయన పట్టించుకోలేదు. వరుసగా మంత్రులు మాట్లాడుతూనే ఉన్నారు.. విపక్ష సభ్యులు మాట్లాడుతూనే ఉన్నారు.. వాటికి సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం ఇస్తూనే ఉన్నారు. అయినా ఒక్కరంటే ఒక్కరు కూడా వారిని కూర్చోవాలని చెప్పే ప్రయత్నం చేయలేదు. వారు సభలోనే లేనట్టు ప్రవర్తించారు. నిరసన విషయం తెలంగాణ సమాజానికి తెలియనీయకుండా అసెంబ్లీ కెమెరా విభాగం జాగ్రత్త పడింది. అన్ని గంటల్లో వారివైపు కెమెరా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకొన్నది.

**ప్రతిపక్ష డిమాండ్‌ను పట్టించుకోరా?: అక్బరుద్దీన్**

ప్రధాన ప్రతిపక్షానికి మాట్లాడేందుకు అవకాశమైనా ఇవ్వాలి.. లేదా సస్పెండ్ అయినా చేయాలని స్పీకర్‌కు ఎంఐఎం ఎల్పీ నేత అక్బరుద్దీన్ ఒవైసీ సూ చించారు. సభలో ప్రధాన ప్రతిపక్షం నిరసన తెలుపుతూ నినాదాలు చేస్తుంటే సభ ఎలా ఆర్డర్‌లో ఉం టుందని, ఇలా సభను ఎలా నడుపుతారని, వారి సమస్యలను వినాలని, గంటలుగా నిరసన వ్యక్తం చేస్తున్నా సభను కొనసాగించటం సరికాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఖరి సరికాదని చెప్పారు.

## వ్యాప్తి చెందుతున్న సీజనల్ వ్యాధులు

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** తెలంగాణలో ఈ ఏడాది భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో సీజనల్ వ్యాధుల వ్యాప్తి పెరుగుతున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలపై డెంగ్యూ ప్రభావం ఉన్నట్లు సమాచారం. నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి, నిలోఫర్ లో డెంగ్యూ జ్వరాలతో వస్తున్న పిల్లల సంఖ్య పెరుగుతోంది. డెంగ్యూ ఫీవర్ పట్ల నిర్లక్ష్యం చేయొద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఐదారు రోజులకు పరిస్థితి విషమిస్తుందని హెచ్చరిస్తున్నారు. నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బోర్న్ డిసీజెస్ కంట్రోల్ నివేదిక ప్రకారం తెలంగాణలో జులైలోనే 722 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకు మొత్తం 1800 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని నివేదిక పేర్కొంది. జనవరి నుంచి జూన్ వరకు 1,078 డెంగ్యూ కేసులు నమోదవ్వగా... జులై చివరి నాటికి ఈ సంఖ్య 1,800కి పెరిగింది. వీటిలో 60 శాతం కేసులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నమోదయ్యాయి. మిగిలిన కేసులు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో రికార్డు అయ్యాయి. అయితే గత కొన్ని సంవత్సరాలుగా డెంగ్యూ కేసుల్లో తగ్గుదల కనిపిస్తుంది. 2019లో 13,331 కేసులు, ఏడు మరణాలు రికార్డు కాగా, 2020లో 2,173 కేసులు, 2021లో 7,135 కేసులు. 2022లో 8,972 కేసులు, మరియు 2023లో 8,016 కేసులు, ఒక మరణం నమోదయ్యాయని లెక్కలు చెబుతున్నాయి.తెలంగాణ వ్యాప్తంగా డెంగ్యూ కేసుల్లో జీహెచ్ఎంసీ పరిధిలోనే 60 శాతం కేసులు నమోదయ్యాయి. డెంగ్యూ బాధితుల నుంచి ప్లేట్లెట్ కోసం అభ్యర్థనలు పెరుగుతున్నాయని బ్లడ్ బ్యాంకుల నిర్వాహకులు తెలిపారు.అకస్మాత్తుగా హై ఫీవర్ రావడం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కంటి కదలికతో నొప్పి తీవ్రమవుతుండడం, కండరాలు, కీళ్ల నొప్పులు, రుచి, ఆకలి లేకపోవడం, ఛాతీ, శరీరంపై దద్దుర్లు, వికారం, వాంతులు, రక్తపు వాంతులు, ముక్కు, నోరు, చిగుళ్ల నుంచి రక్తస్రావం, నిద్రలేమి, దాహం అనిపించడం, నోరు ఎండిపోవడం, పల్స్ పడిపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిదోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నియంత్రించేందుకు ముందు జాగ్రతలు తీసుకోవాలి. పొత్తికడుపు నొప్పి, వాంతులు, రక్తస్రావం వంటి తీవ్రమైన లక్షణాల ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇంటి లోపలకు దోమలు రాకుండా దోమ తెరలను ఉపయోగించాలి. బయట ఉన్నప్పుడు పొడవాటి దుస్తులు ధరించండి. ఇంటి తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి.వర్షాలు పెరిగే అవకాశం ఉందని, డెంగ్యూ వ్యాప్తి చెందకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. తలుపులు, కిటికీలకు దోమతెరలు అమర్చుకోవాలని, ఉదయం, సాయంత్రం దోమలు ఎక్కువగా ఉండే సమయాల్లో తలుపులు, కిటికీలు మూసి ఉంచాలని సూచించింది. సెప్టిక్ ట్యాంకులను కప్పి ఉండాలని, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు తెలిపారు. ఇళ్ల చుట్టూ నిలిచిన నీటిని తొలగించడానికి వారానికోసారి “ఫ్రైడే డ్రై డే” పాటించాలని అధికారులు సూచించారు.

## కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం.. మండిపడ్డ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మేం ముగ్గురం మహిళా ఎమ్మెల్యేలం సభలో నిల్చొని ఉంటే.. అయ్యో పాపం అనాల్సింది పోయి.. కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం కనిపించిందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలులు సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మితో కలిసి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిది నెలలు అవుతోంది.

# ఉప్పులో ఐదు రకాలు.. ఆరోగ్యంపై ఏది ఎలా ప్రభావం చూపుతుందంటే..!




ప్రతి భారతీయుల వంటకాల్లో ఉప్పుది ఒక ప్రధాన పాత్ర. ఆహారాన్ని రుచిగా మార్చడంతో సాల్ట్, ఆరోగ్యాన్ని ఆరోగ్యాన్ని కాపాడటంతో ఉపయోగపడుతుంది. శరీరాన్ని ఫిట్‌గా, హెల్తీగా ఉంచడానికి మన బాడికి సోడియం చాలా అవసరం. పలు ఆహారాలను స్టోర్ చేయడానికి కూడా ఉప్పును వాడుతారు. ఉదాహరణకు ఆవకాయ మొదలగు పచ్చళ్ళను, చేపలను (ఉప్పు చేపలు) ఎక్కువ కాలం నిలువ ఉంచటానికి ఉప్పును ఉపయోగిస్తారు. ఉప్పు భూమిమీద జంతువులన్నింటి మనుగడకు కావలసిన లవణము. ఉప్పు షడ్రుచులలో ఒకటి.కానీ ఉప్పును ఎప్పుడైనా సరే పరిమితిలో తీసుకోవాలి. లేకపోతే గుండెపోటు, స్ట్రోక్, కాల్షియం లోపం ఏర్పడుతుంది. సాల్ట్ అధిక రక్తపోటును నియంత్రించడంలో ఎంతో మేలు చేస్తుంది.కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. అంతేకాకుండా గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించడంతో, స్ట్రెస్ నుంచి ఉపశమనం కలిగించడం లాంటి ఎన్నో లాభాలున్నాయి. అయితే ఉప్పులో ఎన్ని రకాలు ఉన్నాయో ఏ వ్యక్తికి ఎలాంటి ప్రయోజనం చేకూరుస్తుందో ఇప్పుడు తెలుసుకుందా.. సముద్రపు ఉప్పు లేదా సీసాల్ట్‌ను సముద్రంలోని వాటర్ నుంచి తయారు చేస్తారు. ఈ ఉప్పులో పొటాషియం, మెగ్నీషియం, క్యాల్షియం లాంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది రాతి ఉప్పు కంటే ధర ఎక్కువగా ఉంటుంది. ఈ సాల్ట్ అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మంచి రుచిని అందిస్తుంది. బ్లాక్ ఉప్పును ఎక్కువగా ఆయుర్వేద మందుల్లో ఉపయోగిస్తారు. దీన్ని మీ ఆహారంలో యాడ్ చేసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యలను, అసిడిటీ, బ్లోటింగ్ సమస్యలను బ్లాక్ సాల్ట్ నయం చేస్తుంది. అసిడిటీ ప్రాబ్లమ్ ఉన్న వ్యక్తులేవరైనా ఈ నల్లుప్పును మజ్జిగలో మిక్స్ చేసి తాగినట్లలైతే వెంటనే ఉపశమనం కలుగుతుందని నిపుణులు చెబుతారు. రాళ్లు ఉప్పులో జింక్, కాల్షియం, కాపర్, సెలీనియం వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఆయుర్వేదం ప్రకారం చూసుకున్నట్లైతే.. మిగతా ఉప్పు రకాల కంటే రాళ్లుప్పు ఉత్తమమైనదని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. దీన్ని ఫాస్టింగ్ సమయంలో కూడా ఉపయోగిస్తారు. తెలుపు, నల్లుప్పు కంటే 84 రెట్లు మంచిది. ఈ సాల్ట్ గుండెల్లో మంట, జీర్ణ సమస్యలు, కడుపు ఉబ్బరం, మలబద్ధకాన్ని తగ్గించడంలో ఎంతో మేలు చేస్తుంది. పింక్ కలర్‌లో ఉండే హిమాలయన్ పింక్ సాల్ట్ ఇటీవల కాలంలోనే ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ ఉప్పు చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంతో ఎంతో మేలు చేస్తుంది. జీర్ణశనిక్తి మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది. బాడీలోని ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుంది. రక్తపోటును నివారించడంలో మేలు చేస్తుంది. అయోడిన్ ఉప్పు కూడా శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ ఉప్పులో అయోడిన్ ఎక్కువగా ఉండటం వల్ల థైరాయిడ్ గ్రంథికి చాలా ప్రయోజనం చేకూరిస్తుంది. ఈ సాల్ట్‌ను ఎక్కువగా భారతీయ మహిళలు వంటకాల్లో ఉపయోగిస్తారు. కానీ ప్రతి ఒక్కరూ ఏ రకమైన ఉప్పునైనా పరిమితిలో తీసుకుంటే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## కరివేపాకుని ఇలా తింటే కలిగే బెనిఫిట్స్



కరివేపాకు తినడం వల్ల ఆరోగ్యం, అందానికి కలిగే ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి. కరివేపాకు తినడం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ పెరిగి ఐరన్ లోపం తగ్గుతుంది.ఇందులో ఎన్నో అద్భుత ఔషధ గుణాలు ఉన్నాయి. దీనిని ఆహారంలో తీసుకుంటే చాలా లాభాలున్నాయి. పచ్చి కరివేపాకుని నమిలితే చాలా లాభాలున్నాయి.కరివేపాకులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది దంతాలు, ఎలుకల ఆరోగ్యానికి మంచివి. వీటిని తినడం వల్ల కీళ్ళనొప్పులు, షుగర్ ఉన్నవారిలో ఎముకలని నొప్పిని తగ్గించి ఎముకల్ని బలంగా మారుస్తుంది. కరివేపాకులో ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, దీనిని తీసుకోవడం వల్ల డీటాక్సీఫైయర్‌లా పనిచేస్తుంది.ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో కరివేపాకుని తింటే మూత్రపిండాల్లో పేరుకుపోయిన వ్యర్థాలు పూర్తిగా తొలిగిపోతాయి. మూత్ర పిండాల పనితీరు మెరుగవుతుంది. రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో పచ్చి కరివేపాకు తింటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. కరివేపాకులో ప్రోటీన్స్, విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. ఇన్ఫెక్షన్లను దరి చేరకుండా చేస్తుంది.కరివేపాకు తింటే %ాణూ% అనే చెడు కొలెస్ట్రరాల్ తగ్గుతుంది. దీంతో రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోదు. చెడు కొలెస్ట్రాల్ తగ్గితే బీపి కూడా కంట్రోల్ అవుతుంది. దీంతో గుండె సంబంధ సమస్యలు తగ్గి హార్ట్ హెల్త్ బాగుంటుంది. కరివేపాకులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. దీంతో మలబద్ధకం సమస్య దూరమవుతుంది. జుట్టు రాలడానికి కారణం కుదుళ్ళు ఆరోగ్యంగా లేకపోవడమే.. ఇందుకు ప్రోటీన్ లోపం, ఐరన్ లోపం. ఈ రెండు లోపాల కారణంగా జుట్టు రాలుతుంది. అయితే, కరివేపాకు తింటే ఈ సమస్యలు దూరమవుతాయి. కరివేపాకులో విటమిన్ బి12, విటమిన్ ఇ జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి.

## జ్ఞాపకశక్తిని పెంచే ఫ్రూట్ జ్యూస్‌లు




జ్ఞాపక శక్తి మెరుగ్గా ఉండాలంటే మెదడు ఆరోగ్యం సరిగ్గా ఉండాలి. అయితే పోషకాల లోపం వల్ల చిత్తవైకల్యం వచ్చే ప్రమాదం కొందరిలో రోజురోజుకూ పెరుగుతోంది.జ్ఞాపకశక్తిని సక్రమంగా ఉంచడానికి కొన్ని ముఖ్యమైన ఆహారాలు తీసుకోవాలి. మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడానికి పండ్ల రసాలు తీసుకోవచ్చు. అభిజ్ఞా ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ముఖ్యమైన పండ్ల రసాలు ఇవే..దానిమ్మ రసం రక్తంలో ఎర్ర రక్త కణాల పరిమాణాన్ని పెంచుతుంది. అదే సమయంలో మెదడు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. దానిమ్మ మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.నారింజ రసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నారింజ రసం మెదడులోని న్యూరోట్రాన్స్మిటర్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఈ పానీయం మెదడులోని ఆక్సీకరణ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. అధిక రక్తపోటు ఉన్నవారికి బీట్‌రూట్ రసం ఉపయోగపడుతుంది. అదేవిధంగా, బీట్‌రూట్ రసం మెదడుకు రక్త ప్రసరణను పెంచడానికి సహాయపడుతుంది. ఈ పానీయం మెదడు కణాలకు పోషకాలు, ఆక్సిజన్‌ను అందిస్తుంది. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. నల్ల ద్రాక్ష రసంలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మెదడు పనితీరు, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ద్రాక్షపండు రసం న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చెర్రీ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి అభిజ్ఞా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడి, వాపును తగ్గిస్తుంది. జ్ఞాపకశక్తి ని మెరుగుపరుస్తుంది.

## యూరిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారా?



కొంతమంది తరచూ యూరిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుంటారు. సరైన సమయంలో ఫుడ్ తీసుకోకపోవడంతో అండ్ వాటర్ సరిగ్గా తాకగకపోవడం వల్ల ఈ సమస్య బారిన పడాల్సి వస్తుంటుందని వైద్య నిపుణులు చెబుతూనే ఉంటారు. యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలు చూసినట్లైతే.. తరచుగా మూత్ర విసర్జన చేయాలనిపించడం,నురగ, దుర్వాసనతో కూడిన టాయిలెట్ రావడం, మూత్ర విసర్జన సమయంలో మంట లేదా తీవ్రమైన నొప్పి రావడం, టాయిలెట్‌లో రక్తం పడడం, మూత్రాశయం నిండుగా ఉన్న ఫీలింగ్ కలగడం కానీ మూత్ర విసర్జన చేయలేకపోవడం, అసంకల్పితంగా టాయిలెట్ బయటకు పోవడం.. ఇవి యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలు. అంతేకాకుండా పీరియడ్స్ ఆగిపోయిన మహిళలు కూడా తరచూ మూత్ర వ్యాధులతో బాధపడుతారు. అయితే నార్మల్ యూరిన్ ఇన్ఫెక్షన్ లకు యాంటీ బయాటిక్స్ ఉపయోగించవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే యూరిన్ ఇన్ఫెక్షన్ ఎలా తగ్గాలో వైద్యులు పలు సూచనలు చెబుతున్నారు. ఈ ప్రాబ్లమ్‌ను తగ్గించడానికి క్రాన్‌బెర్రీస్ ఎక్కువగా తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఇవి ఆన్‌లైన్‌లోనూ, డ్రైఫ్రూట్ షాప్‌లోనూ ఎక్కువగా దొరుకుతాయి. వీటిలో విటమిన్ సి, ఇ, ఎ, కె, బి 5, బి6, కాల్షియం, మెగ్నిషియం, పొటాషియ, ఆనుము, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. కాగా యూరిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడేవారు క్రాన్‌బెర్రీస్ తింటే తొందరగా ఉపశమనం కలుగుతుంది. అలాగే ఎక్కువ మోతాదులో నీటిని తీసుకోవాలి. టాయిలెట్ వెళ్లిన సమయంలో మూత్రాన్ని పూర్తిగా విసర్జించే ప్రయత్నం చేయాలి. టాయిలెట్ కు వెళ్లిన ప్రతి సారి లైంగిక అవయవాలను పూర్తిగా క్లీన్ చేసుకోవాలంటున్నారు నిపుణులు. ఈ క్రాన్‌బెర్రీస్ కేవలం యూరిన్ ఇన్ఫెక్షన్లకే మాత్రమే కాకుండా అజీర్ణ సమస్యలు, కడుపు ఉబ్బరం, గ్యాస్ ప్రాబ్లమ్స్ వంటి సమస్యలను కూడా దూరం చేస్తాయి. మూత్రనాళంలో హానికరమైన క్రిముల నుంచి కాపాడుతాయి. మన బాడీలోకి వైరస్‌లు చొచ్చుకుపోకుండా రక్షిస్తాయి. క్రాన్‌బెర్రీ ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతాయి.

# జపనీస్ బ్యూటీ సీక్రెట్.. వాళ్లు తినే ఆహారమేనా?



ఈ మధ్య జపనీస్ కల్చర్, జపనీస్ కిచెన్, జపనీస్ ఫుడ్, జపనీస్ బ్యూటీ వంటి విషయాలు తరచుగా వినిపిస్తున్నాయి. అందుకు కారణం అక్కడి ప్రజలు అందంగా, ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, వారి ఆయుఃప్రమాణం కూడా ఎక్కువే అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా జపనీస్ తాము తీసుకునే ఆహారాల్లో అన్ని పోషకాలు, విటమిన్లు, మినరల్స్ ఉండేలా చూసుకుంటారని, అవి చర్మ నిగారింపును పెంచి, యంగ్‌గా కనిపంచేలా చేస్తాయని చెప్తున్నారు. లిమాచా టీ : మాచా అనేది వాస్తవానికి జపనీస్ పద్ధతిలో తయారు చేసే గ్రీన్ టీ. దీని కోసం వారు 'మాచా' ఆకులను వాడుతారు. వీటిని మెత్తగా గ్రైండ్ చేయడం ద్వారా, పొడి చేయడం ద్వారా కూడా తినవచ్చునట. ఇది సాధారణ గ్రీన్ టీకి భిన్నంగా ఉంటుంది. ఇందులో పాలీ ఫెనాల్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ కార్సినోజెనిక్ లక్షణాలు ఉంటాయి. తరచుగా తీసుకోవడం ఆరోగ్యానికి, అందానికి మెడిసిన్‌లా పనిచేస్తుందని చెప్తారు.లినాటో ఫుడ్ : పులియబెట్టిన సోయాబీన్స్‌తో తయారు చేసే జపనీస్ సంప్రదాయ ఆహారమే నాటో. దీనిని అన్నంతో కలిపి తీసుకుంటారు. రుచిగా ఉండటమే కాకుండా అది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని తినడంవల్ల కొల్లాజెన్ పుష్కలంగా లభిస్తుంది. స్కిన్ స్మూత్‌గా, ఫేస్ గ్లోగా మారుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. లిచిలగడ దుంప : జపాన్‌లో వీటికి డిమాండ్ ఎక్కువ. అక్కడి సూపర్ మార్కెట్లు, ఫుడ్ స్టాల్స్‌లతో పాటు వీధి దుకాణాల్లోనూ ఎల్లప్పుడూ లభిస్తాయి. వీటిని ఉడకబెట్టి తినడం, ఆహారంలో భాగంగా వివిధ వంటకాల్లో మిక్స్ చేయడం చేస్తుంటారు జపనీయులు. ఇందులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. లిసాల్మన్ ఫిష్ : ఇందులో ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ డి, విటమిన్ బి, ప్రోటీన్లు, బయోటిన్‌లు వంటి పోషకాలు ఉంటాయి. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉంటాయి. మొటిమలను తగ్గించడంలో, స్కిన్ గ్లోను పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఇక విటమిన్ బి అయితే శరీరంలో తేమను నిలుపుకోవడంలో, అందాన్ని పెంచడంలో సహాయపడుతుంది. చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ విధమైన ఆహార పద్ధతులే జపనీస్ హెల్త్ అండ్ బ్యూటీ సీక్రెట్స్‌గా పలువురు పేర్కొంటున్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..

**వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు**

**ఈ అంశంపై మొదటి నుంచి కాంగ్రెస్? పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నం ఫలించింది**

**తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేపడుతాం**

**మాదిగ ఉప కులాలకు సైతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది**

**మాజీమంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ స్పష్టం**



**వికారాబాద్, శుభ తెలంగాణ:** ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తోందని మాజీమంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఏ చంద్రశేఖర్ అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేసిన పోరాట విజయమిదన్నారు. మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేసిందని చెప్పారు. ఈ అంశంపై మిగతా రాజకీయ పార్టీలన్నీ ఓట్ల రాజకీయం చేశాయని చంద్రశేఖర్ గుర్తు చేశారు. కొన్ని పార్టీలు రాజకీయ ప్రయోజనాలకోసం రాజకీయంగా వర్గీకరణ అంశాన్ని వాడుకున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎస్సీ వర్గీకరణ అంశంలో మిగతా పార్టీల మాదిరిగా రెండు వాదనలు వినిపించలేదన్నారు. ఈ అంశాన్ని రాజకీయకోణంలో కాకుండా సామాజిక న్యాయ కోణంలో ఆలోచించాలన్నారు. తెలంగాణ డిమాండ్ ఎంత న్యాయమైనదో...ఎస్సీ వర్గీకరణ కూడా అంతే న్యాయమైన డిమాండ్ అని గతంలోనే తాను చెప్పినట్లు గుర్తు చేశారు. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే స్వయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిందన్నారు. అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్రాలకే సుప్రీం కోర్టు అధికారం ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సీ లకు సంబంధించిన ఉప కులాల జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. దానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పించటం శుభపరిణామం అని అన్నారు.

## సీఎం గారు వికారాబాద్ కు ఏం చేసినావ్..

**యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ విమర్శ.**



**వికారాబాద్, శుభ తెలంగాణ:** గురువారం టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ వికారాబాద్ నియోజకవర్గంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేస్తూ అదే విధంగా గడిచిన ఎనిమిది నెలల లోపల వికారాబాద్ ప్రాంతానికి నిధులు కేటాయించకపోవడం పట్ల తీవ్రంగా విమర్శించారు.

## ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ తీర్పుపై సంబురాలు..



**అక్షర మేధ న్యూస్ వికారాబాద్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పును స్వాగతించి, తెలంగాణలో వెంటనే అమలు చేస్తామని ప్రకటించేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు, ఎమ్మెల్యేలు కృతజతలు తెలియజేశారు. శాసనసభలోని సీఎం కార్యాలయంలో స్వీట్లు తినిపించుకుని సంబురాలు జరుపుకొన్నారు.

సీఎంను కలిసినవారిలో సీనియర్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ , మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మందుల సామేల్ , కడియం శ్రీహరి , తోట లక్ష్మీకాంతరావు , కవ్వంపల్లి సత్యనారాయణ , వేముల వీరేశం , కాలే యాదయ్య , ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సైతం డప్పు దరువులతో వచ్చి ముఖ్యమంత్రి గారిని కలిసి వర్గీకరణ సంబురాలు పంచుకొని, సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి...






**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, శుభ తెలంగాణ:** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

గురువారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆగస్టు 5వ తేదీ నుండి 9 వ తేదీ వరకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేపట్టే వివిధ అంశాలపై ముఖ్య కార్యదర్శి కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. జిల్లాలో ఐదు రోజులపాటు వివిధ అంశాలను రోజువారిగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి అందరిని భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్ లో పారిశుద్ధ పనులను చేపట్టిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటిస్తూ మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ తగిన సంఖ్యలో వేసినట్లయితే దోమల వృద్ధిని నిరోధించవచ్చని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం పై విద్యార్థులకు వ్యాసరచన, పద్య గేయాలు పోటీలు నిర్వహించి మొదటి, రెండవ బహుమతులను ఇచ్చి ప్రోత్సహించాలని కలెక్టర్ డిఇఓ కు సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టుకునేందుకు ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వన మహోత్సవం కింద గ్రామపంచాయతీలు, పట్టణ ప్రాంతాలలో పెద్ద మొత్తంలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటేందుకు ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున ఫలాలు ఇచ్చే మొక్కలు, మునగ , కరివేపాకు, మామిడి, ఉసిరి, దానిమ్మ తదితర ఇంటి అవసరాలకు ఉపయోగపడే మొక్కలను అందించాలని కలెక్టర్ తెలిపారు. కుక్కల బెడద ఉన్న ప్రాంతాలను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలకై చర్యలు చేపట్టలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుదీర్, డిఆర్ డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్ , పశు సంవర్ధక శాఖ అధికారి పూర్ణ చంద్ర రావు, ఆర్ అండ్ బి ఇంచార్జ్ ఇఇ శ్రీధర్ రెడ్డి, మెప్మా పిడి రవికుమార్, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్షలాంటిది...

**-జిల్లా సంక్షేమ అధికారిని ఏ వెంకటేశ్వరమ్మ**




**వికారాబాద్, శుభ తెలంగాణ:** మహిళలు, పిల్లలు దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని అంగన్వాడి సెంటర్లో జిల్లా సంక్షేమ అధికారిని ఏ వెంకటేశ్వరమ్మ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు నెల ఒకటి నుంచి ఏడు వరకు ప్రతి అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు జరుపుతామని, తల్లిపాలు బిడ్డ పుట్టిన గంట లోపల తాగించాలి, తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్షలాంటిదని ఇది తాగించడం వల్ల బిడ్డ కు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అలాగే తల్లి బిడ్డ ఇద్దరూ ముఖ్యంగా ఉంటారని తెలిపారు, వికారాబాద్ జిల్లాలోని తల్లిపాల1107 అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాల గురించి తెలపడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఐసిడిఎస్ సూపర్వైజర్, శాలిని. ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్ మనోహర మరియు తల్లులు పాల్గొనడం జరిగింది.

## నిషేధిత గ్లైపోసాట్(గ్లైసిన్ )గడ్డి మందు విక్రయిస్తున్న షాపులపై టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు...






**వికారాబాద్, శుభ తెలంగాణ:** గురువారం జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ నిషేధిత గ్లైపోసాట్(గ్లైసిన్ )గడ్డి మందు విక్రయిస్తున్నారు అనే పక్కా సమాచారంతో వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక పోలీస్ అధికారులతో కలసి దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో వికారాబాద్ లోని లక్ష్మి వెంకటేశ్వరా ఫర్టిలైజర్ షాపులో సుమారు 86,000 రూపాయల విలువైన 135 లీటర్లు, గుల్ షాన్ బ్రదర్స్ షాపులో సుమారు 25,000 రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత గ్లైపోసాట్ (గ్లైసిన్ )స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి షాపు యజమానుల పైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేయడం జరిగింది అని జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ %వీ%. వెంకటేశం తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలుచేస్తాం..

**– శాసనసభలో కీలక ప్రకటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, శుభ తెలంగాణ:** ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. తీర్పు వెలువరించిన రాజ్యాంగ ధర్మాసనానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పిన నేపథ్యంలో గురువారం శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతోన్న ఉద్యోగ నియామకాల ప్రక్రియలో కూడా మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు చేపడుతామని, అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకోస్తామని సీఎం తెలిపారు

## మురుగు మున్సిపల్



**వికారాబాద్, శుభ తెలంగాణ:** వికారాబాద్ పట్టణంలోని బిటిఎస్ కాలనీలో రోడ్లపై అండర్ డ్రైనేజ్ మురుగు నీళ్ళు బయటికి రావడంతో వాహనదారులకు పాదాచారులకు ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ అధికారులు సమస్యను చూసిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని కాలనీవాసులు మండిపడుతున్నారు. ఇలాంటి సమస్యలు వికారాబాద్ పట్టణంలోని చాలాచోట్ల అండర్ డ్రైనేజ్ వాటర్ మొత్తం రోడ్లపై పారుతున్న పరిస్థితి ఉన్న ఎవరికి కూడా పట్టింపు లేనట్లు చూస్తూ ఊరుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## మా సమస్యలు తీర్చండి సారు..





**వికారాబాద్, శుభ తెలంగాణ:** పెద్దేముల్ ఎమ్మార్వో ఆఫీస్ లో రోజు చాలా భూములు రిజిస్ట్రేషన్ ఐతున్నాయి ప్రభుత్వానికి చాలా ఆదాయం వస్తుంది కానీ రైతులు పట్ట చేస్కున్న భూమి కి పట్ట పాస్ బుక్ లో ప్రింట్ చేసుకోవడానికి మూడు సంవత్సరాల నుండి ప్రింటర్ లేదు ఎవ్వరు అధికారులు పట్టించుకోవడం లేదు రైతులకు చాలా ఇబ్బంది గా ఉంది దయచేసి కలెక్టర్ దీనిపై చర్య తీసుకోగలరని రైతులు కోరుతున్నారు.

## చరిత్రక తీర్పును ఇచ్చిన సుప్రీం కోర్టు ధర్మసానానికి ధన్యవాదములు.. చైర్మన్ ఎర్ర కృష్ణ జాంభవ్...



**(హైదరాబాద్ /శుభ తెలంగాణ)** గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ అంశం వివిధ దశలాల్లో, ఎన్నో రూపాలల్లో పోరాటం చేస్తూ, మిలిటంట్ ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన దండోరా ఉద్యమం నేటికీ ఒక గట్టానికి రావడం చాలా సంతోషంగా ఉంది తెలిపారు. ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నడిచిన ఈ ఉద్యమానికి అన్ని తనై నేడు జాతికి అంకితం చేసిన గొప్ప నేత మంద కృష్ణ మాదిగ అని తెలిపారు.ఈ రోజు సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యుల ధర్మసనం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ న్యాయమైనదని ఎస్సీ ఎస్టీ ఉప కులాలకు విద్యా ఉద్యోగాల్లో అన్యాయం జరుగుతుందని ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అవసరమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రక ఘటం 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ రాస్తారోకోలు ధర్నాలు జైలు అవమానాలు లాటి చార్జ్ ఆటుపోట్లకు ఎదురు నిలిచి వెన్ను చూపక ఉద్యమాన్ని నడిపించిన అందరికి ధన్యవాదములు తెలిపారు. ఈరోజు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ న్యాయమైందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షం వ్యక్తం చేస్తున్నాం స్వాగతిస్తున్నాం అని తెలిపారు.ఈ సందర్భంగా ఊరు ఊరు పల్లె పల్లె ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ అన్న కు ధన్యవాదములు తెలుపుతూ , ఈ ఉద్యమంలో అసులుబాసిన అమరవీరులకు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు.

## తుకారం గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని AOC సెంటర్ సఫిల్‌గూడ రైల్వే ట్రాక్ వద్ద దిక్కుతోచని స్థితిలో వృద్ధుడు...



**(తుకారాం గేట్/శుభ తెలంగాణ)** తుకారాం గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం సుమారు 7:10 నిమిషాలకు రోడ్డు I/B AOC సెంటర్ సఫిల్‌గూడ రైల్వే ట్రాక్ వద్ద రోడ్డు పై పడి ఉన్న ఒక వృద్ధ వ్యక్తిని గుర్తించిన తుకారాం గేట్ పోలీసులు.వివరంలోకి వెళ్తే సంగారెడ్డి s/o దుర్గా రెడ్డి,వయస్సు సుమారు 75 సంవత్సరాలు,గా గుర్తించారు.ఆ వ్యక్తి చామన్ ఛాయా రంగులో ఉన్నాడని. అలాగే అతను ధరించిన దుస్తులు: నల్ల టీ షర్ట్,నిక్కర్ లో ఉన్నాడని తెలిపారు.ఈ వ్యక్తిని గనక గుర్తుపడితే తమ కుటుంబ సభ్యులకు తుకారాం గేట్ పోలీసు వారిని సంప్రదించాలని తుకారాం గేట్ పోలీస్ ఇన్స్పెక్టర్ శంకర్ ఒక మీడియా ప్రకటనలలో పేర్కొన్నారు.

# వర్గీకరణకు సై



-మొదటిపేజీ తరువాయి

రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాలు నిర్ణయాలు తీసుకోరాదని, అలాంటి నిర్ణయాలపై న్యాయ సమీక్ష జరుగుతుందని హెచ్చరించింది. అంతేకాకుండా, ఎస్సీ, ఎస్టీల్లో సంపన్నులను(క్రీమీలేయర్) గుర్తించి వారికి రిజర్వేషన్ వర్తించకుండా చూడాలని స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం గురువారం 6-1 మెజారిటీతో తీర్పునిచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో చేపట్టి, ఐదేళ్ల పాటు అమలు చేసినఎస్సీ వర్గీకరణను 2004లో సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమంటూ కొట్టేసింది. రాజ్యాంగంలోని 341 నిబంధన కింద రాష్ట్రపతి జారీ చేసిన ఎస్సీ కులాల జాబితాలోని కులాలన్నీ ఒకే వర్గమని, వాటిని వర్గీకరించడం కుదరదని చెన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో ఇరవై ఏళ్ల క్రితం తీర్పునిచ్చింది.

ఆ తర్వాత వివిధ రాష్ట్రాల్లో చేపట్టిన ఎస్సీ వర్గీకరణలను 2004 సుప్రీం తీర్పు ఆధారంగా హైకోర్టులు కొట్టేశాయి. హైకోర్టులిచ్చిన తీర్పులపై సుప్రీంకోర్టులో అప్పీళ్లు దాఖలు అయ్యాయి. 2004 నాటి తీర్పును పునస్సమీక్షిస్తూ, ఇతర అప్పీళ్లను పరిష్కరిస్తూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం తాజాగా తీర్పునిచ్చింది. రాజ్యాంగ ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ బేల ఎం.త్రివేదీ, జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ సభ్యులుగా ఉన్నారు. ఈ ఏడాది ఆరంభంలో మూడు రోజులపాటు వాదనలు విని, ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వు చేశారు. గురువారం తీర్పును వెలువరించింది. న్యాయమూర్తి జస్టిస్ బేల ఎం.త్రివేదీ మాత్రం వర్గీకరణను వ్యతిరేకిస్తూ విడిగా తీర్పునిచ్చారు.

### 2004 తీర్పులో ఏం చెప్పారు?

ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ ఎన్.సంతోష్ హెగ్డే, జస్టిస్ ఎస్.ఎన్.వరియవా, జస్టిస్ బి.పి.సింగ్, జస్టిస్ హెచ్.కె. సీమా, జస్టిస్ ఎస్.బి.సిన్హాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341లో పేర్కొన్న కులాల జాబితాను రాష్ట్రాలు మార్చలేవని స్పష్టం చేశారు. రాష్ట్రపతి మాత్రమే ఆర్టికల్ 341 కింద ఏ రాష్ట్రానికైనా కొన్ని వర్గాలను షెడ్యూల్డు కులాలుగా నిర్ణయించగలరని, గవర్నర్‌తో సంప్రదించి ఆయా రాష్ట్రాలకు ఎస్సీల నోటిఫై చేయాలని తెలిపారు. 1997లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిగల ఉద్యమం ఊపందుకోవడంతో అప్పటి ప్రభుత్వం జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్‌ని నియమించి, ఆ కమిషన్ సిఫారసుల మేరకు షెడ్యూల్డు కులాలను ఏబీసీడీలుగా వర్గీకరిస్తూ 2000 సంవత్సరంలో చట్టం చేసింది. ఈ చట్టాన్ని ఏపీ హైకోర్టులో సవాలు చేసినపుడు ఈ చట్టం సరైనదే నంటూ ఏపీ హైకోర్టు అయిదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం మెజారిటీ తీర్పును ప్రకటించింది. దాన్ని ఈవీ చిన్నయ్య సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో జస్టిస్ సంతోష్ హెగ్డే నేతృత్వంలోని ధర్మాసనం హైకోర్టు తీర్పును కొట్టేసింది. దాంతో నాలుగేళ్లుగా మాదిగలు అనుభవిస్తున్న వర్గీకరణ ఫలాలకు తెరపడింది. ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా పంజాబ్, హర్యానా హైకోర్టు కూడా 2010లో పంజాబ్‌లో ఎస్సీ వర్గీకరణను కొట్టివేసింది. ఎస్సీ కోటాలో సగం ఖాళీలను వాల్మీకులు, మఝబీ సిక్కులకు కేటాయిస్తూ పంజాబ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆ రాష్ట్ర హైకోర్టు కొట్టేసింది. దవీందర్ సింగ్ వర్సెస్ పంజాబ్ ప్రభుత్వం పేరుతో ఈ కేసు సుప్రీంకోర్టుకు వచ్చినపుడు 2020లో ఐదుగురు సభ్యుల ధర్మాసనం దాన్ని రాజ్యాంగ ధర్మాసనం పరిశీలించాలని సిఫార్సు చేసింది. ఉప వర్గీరకణ ఆమోద యోగ్యం కాదంటూ ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలని ఈ ధర్మాసనం కోరింది. ఆ మేరకు జస్టిస్ చంద్రచూడ్ ఆధ్వర్యంలో విస్తృత రాజ్యాంగ ధర్మాసనం సుదీర్ఘంగా విచారణ జరిపిన తర్వాత గురువారం తన నిర్ణయాన్ని ప్రకటించింది.

### సుప్రీంతీర్పును ప్రభావితం చేసిన బాలగోపాల్ వ్యాసం

పంజాబ్ ప్రభుత్వం తరపున వాదించిన ప్రముఖ న్యాయవాది కపిల్ సిబాల్ తన వాదనలో 2005లో ఎకనమిక్స్ అండ్ పొలిటికల్ వీక్లీలో ప్రముఖ తెలుగు రచయిత, మేధావి బాలగోపాల్ వ్యాసాన్ని విస్తృతంగా ఉటంకించారు. న్యాయ కోవిదుడైన బాలగోపాల్ ఆర్టికల్ 341కు వర్గీకరణ ఏ విధంగా విరుద్ధం కాదో స్పష్టంగా వివరించారని కపిల్ సిబాల్ వాదించారు. ఉప వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం కాదని బాలగోపాల్ చేసిన వాదనను ఉటంకిస్తూ ఆయన బాలగోపాల్ రాసిన వ్యాసాన్ని తన పిటిషన్‌కు అనుబంధంగా చేర్చారు. స్వజాతి వర్గమైన షెడ్యూల్డు కులాలను విభజించే అధికారం రాజ్యాంగంలోని 341 కింద శాసనసభకు లేదు అన్నపుడు ఆ అధికారం పార్లమెంటుకు మాత్రం ఎందుకు ఉంటుందని బాలగోపాల్ 'దళితుల్లో దళితులకు న్యాయం' అన్న పేరుతో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. ఈవీ చిన్నయ్య కేసులో జస్టిస్ సంతోష్ హెగ్డే బెంచ్ ఇచ్చిన తీర్పు సామాజిక వాస్తవికతలకు దూరంగా ఉన్నదని బాలగోపాల్ విమర్శించారు. విద్య, సామాజిక సంక్షేమం, ఉపాధి కల్పనకు సంబంధించి రాష్ట్రాలకు అధికారాలు ఉన్నపుడు షెడ్యూల్డు కులాల్లో ఒక ఉప కులానికి జరుగుతున్న అన్యాయాన్ని అవి ఎందుకు సరి చేయలేవని ఆయన ప్రశ్నించారు. మాదిగలకు చిరకాలంగా జరుగుతున్న అన్యాయాన్ని వివరించిన బాలగోపాల్ రాజ్యాంగాన్ని స్వేచ్ఛగా, విశాలంగా మారుతున్న కాలం, సామాజిక అవసరాలకు అనుగుణంగా అన్వయింప చేయాలని అభిప్రాయ పడ్డారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మాటలను జస్టిస్ సంతోష్ హెగ్డే ధర్మాసనం ఎలా తప్పుగా అన్వయించిందో ఆయన వివరించారు.

### వర్గీకరణ రాజ్యాంగ ఉల్లంఘన కాదు: జస్టిస్ చంద్రచూడ్

చారిత్రక ఆధారాలు పరిశీలిస్తే ఎస్సీ వర్గంలో ఉన్న వారంతా నిజానికి ఒకే వర్గం కాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ జస్టిస్ మిశ్రాతో కలిసి స్వయంగా రాసిన తీర్పులో పేర్కొన్నారు. కులాలను వర్గీకరించడం రాజ్యాంగంలోని 14వ అధికరణలో పేర్కొన్న సమానత్వ హక్కును ఉల్లంఘించినట్లు కాదని చెప్పారు. ఎస్సీ కులాల్లో కొత్తగా ఏదైనా కులాన్ని చేర్చే హక్కు పార్లమెంటుకు ఉంటుందని చెప్పే ఆర్టికల్ 341(2)కు ఎస్సీ కులాల వర్గీకరణ విరుద్ధం కాదని అన్నారు. రాష్ట్రాలకు ఆర్టికల్ 15(వివక్ష లేని), ఆర్టికల్ 16(సమాన అవకాశాలు) కింద ఆయావర్గాల వెనుకబాటుతనాన్ని గుర్తించి రిజర్వేషన్లను కల్పించే అధికారం ఉందన్నారు. ఆర్టికల్ 341లో పేర్కొన్న కులాలను వేరు చేసి చూడటానికి హేతుబద్ధమైన సూత్రం ఉన్నపుడు, ఆ సూత్రం వర్గీకరణ లక్ష్యంతో సంబంధం కలిగి ఉన్నపుడు వర్గీకరణ చేపట్టవచ్చని చెప్పారు. నిజమైన సమానత్వాన్ని సాధించడానికి ఉప వర్గీకరణ మార్గం అయినపుడు వర్గీకరణ రాజ్యాంగ బద్ధమే అవుతుందన్నారు. లభిస్తున్న డేటాను బట్టి చూస్తే ఎస్సీ కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయని, ఆ కులాలు వర్గంగా అవతరించిన ఒకేరకమైన కులాలు కాదని చెప్పారు. ఎస్సీ కులాలను ఆర్టికల్ 341 ద్వారా కలిపినంత మాత్రాన విభజించడం కుదరనంత ఏకరూప వర్గంగా అవి ఏర్పడవని అన్నారు. కేవలం చట్టపరంగా ఇతర కులాలతో వేరు చేసి చూపడమనే పరిమిత లక్ష్యంతోనే ఎస్సీ కులాలను ఆర్టికల్ 341 రూపంలో ఒకచోట కలిపారని వివరించారు. వెనుకబాటుతనం, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం విషయంలో గణించదగ్గ, విశ్వసనీయమైన సమాచారం ఆధారంగానే వర్గీకరణ చేయవచ్చని చెప్పారు. ఇప్పటికే ఎస్సీ కులాల జాబితాలో ఉన్న ఏ కులానికైనా ఎస్సీ కులాలకు వర్తించే లబ్ధి చేకూరకుండా వర్గీకరణ చేపడితే రాజ్యాంగ విరుద్ధం అవుతుందని స్పష్టం చేశారు. బాగా వెనుకబడిన కులాలకు అధిక ప్రాధాన్యం లభించేట్లు చూడాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలదేనని జస్టిస్ గవాయ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీల్లో కొంతమంది వ్యక్తులే రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నారని వ్యాఖ్యానించారు. వందల ఏళ్ల అణచివేతను ఎదుర్కొన్న ఎస్సీ, ఎస్టీ కులాల్లోనూ అంతరాలు ఉన్నాయని, క్షేత్ర స్థాయిలో కనిపిస్తున్న వాస్తవాలను కాదనలేమని చెప్పారు. రిజర్వేషన్లకు రాజ్యాంగంలోని 341 అధికరణే ప్రాతిపదిక అని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు భావించడమే మౌలిక లోపమని జస్టిస్ గవాయి వ్యాఖ్యానించారు. రిజర్వేషన్ల కోసం కులాలను గుర్తించే పని మాత్రమే ఆర్టికల్ 341 చేస్తుందని చెప్పారు. ఒక పెద్ద వర్గంలో భాగమైన మరో ఉపవర్గం వివక్షను ఎదుర్కొంటున్నందుకే ఉప వర్గీకరణ చేయాల్సి వస్తోందని తెలిపారు.

### లేని అధికారాన్ని కట్టబెడుతున్నారు: జస్టిస్ త్రివేదీ

రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన కులాల జాబితాను మార్చడానికి వీల్లేదని జస్టిస్ బేల ఎం.త్రివేదీ విడిగా ఇచ్చిన తన అసమ్మతి తీర్పులో పేర్కొన్నారు. పార్లమెంటు చట్టం ద్వారా అందులో కులాలను చేర్చడం, తీసివేయడానికి మాత్రమే అధికారం ఉందని చెప్పారు.

వర్గీకరణ చేయడమంటే రాష్ట్రపతి జాబితాకు మార్పులు చేర్పులు చేయడమేనని అన్నారు. ఎస్సీ, ఎస్టీల జాబితాను రాజకీయ కారణాలతో ఇష్టం వచ్చినట్లు మార్చకుండా చూడటానికే రాజ్యాంగంలో 341 నిబంధనను చేర్చారని చెప్పారు. అధికరణానికి స్పష్టమైన అర్థం ఉన్నపుడు దాన్నే తీసుకోవాలని సూచించారు. రాష్ట్రపతి జాబితాలో ఉన్న ఒక వర్గంలో ఉప వర్గానికి అధిక ప్రాధాన్యమిచ్చినపుడు అదే వర్గంలోని ఇతర కులాలకు అన్యాయం జరుగుతుందని జస్టిస్ బేల ఎం.త్రివేదీ వ్యాఖ్యానించారు. అందరు ఎస్సీలకు వర్తించే రిజర్వేషన్ ఫలాలను కొన్ని ఉప కులాలకు కేటాయించే అధికారం రాష్ట్రాలకు లేదని చెప్పారు. రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి కార్యనిర్వాహక, చట్టపరమైన అధికారాలు రాష్ట్ర ప్రభుత్వాలకు లేవన్నారు. అలా చేసేందుకు రాష్ట్రాలను అనుమతించడం.. లేని అధికారాన్ని కట్టబెట్టడం అవుతుందని చెప్పారు.

### ఎస్సీ, ఎస్టీల్లోనూ క్రీమీలేయర్: జస్టిస్ గవాయ్

సకారాత్మక కార్యాచరణలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన రిజర్వేషన్ల ప్రయోజనాల నుంచి సంపన్నులను తప్పించాలని జస్టిస్ గవాయ్ స్పష్టం చేశారు. నిజమైన సమానత్వం సాధనకు అదే మార్గమని చెప్పారు. వర్గీకరణ చేసే క్రమంలో క్రీమీలేయర్ వాళ్లను తప్పించినపుడే నిజమైన సమానత్వం జరుగుతుందని, క్రీమీలేయర్‌లను గుర్తించేందుకు ప్రభుత్వం ఒక విధానం ఏర్పర్చుకోవాలని సూచించారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఓబీసీలకు వర్తింపజేస్తున్న క్రీమీలేయర్ ఎస్సీలకూ వర్తింపజేయాలన్నారు. రిజర్వేషన్లు ఒక తరానికి మాత్రమే వర్తింపజేయాలని జస్టిస్ పంకజ్ మిథాల్ సూచించారు. మొదటితరం రిజర్వేషన్లతో ఉన్నత స్థానాన్ని అందుకుంటే తర్వాతి తరానికి రిజర్వేషన్లు వర్తింపజేయొద్దని చెప్పారు. జస్టిస్ సతీశ్ చంద్ర కూడా క్రీమీలేయర్‌ను సమర్థించారు.

### ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచే కోరుతున్నా: వెంకయ్య

ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో మరింత వెనుకబడిన కులాల వారికి కోటా కల్పించడానికి వీలుగా ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీం కోర్టు గురువారం ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకం. రిజర్వేషన్ల విధానంలో మరో ముందడుగు పడింది. ఎస్సీ, ఎస్టీ కులాల వారిలో మరింత అణగారిన వర్గాలకు రిజర్వేషన్ల ఫలాలు అందాలంటే ఉప వర్గీకరణ ఉండాలని శాసన సభ్యుడిగా ఉన్నప్పటి నుంచి కోరుతూనే ఉన్నా. వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా పోరాడుతున్న మందకృష్ణకు అభినందనలు. ఆయన ఉద్యమ కల సాకారమైంది.

### వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి: దండోరా

పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేసింది. గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో దండోరా జాతీయ, రాష్ట్ర అధ్యక్షుడు దండు సురేందర్ మాదిగ, కొంగరి శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. సుప్రీం కోర్టు తీర్పుతో మాదిగల బతుకుల్లో వెలుగులు వచ్చాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేశ్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు వల్ల తెలంగాణ మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. జనాభా దామాషా ప్రకారం మాదిగ రిజర్వేషన్లను 12 శాతానికి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**టెలికాన్ఫరెన్స్ లో అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపలి, శుభ తెలంగాణ్ణ :** ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్ధాలు సేకరణ పక్కగా జరపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఇళ్ళలలో నుండి వ్యర్ధాలు సేకరణ, స్వచ్ఛ వాహనాలకు జీపీఆర్ఎస్ ఏర్పాటు, సురక్షిత మంచినీటి సరఫరా, అంటు వ్యాధులు నియంత్రణ చర్యలు, వన మహోత్సవం, యానిమల్ బర్త్ కేర్ యూనిట్ అందుబాటులోకి తేవడం తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, వైద్య, విద్యా, ఆర్ డబ్ల్యూఎస్, డిఆర్డీఏ, ఇరిగేషన్, ఎంపిడిఓలు, ఎంపీవోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ లో పారిశు ద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి రేపటి లోగా టీముల వివరాలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ స్థాయిలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి, పంచాయతి కార్యదర్శి, ఏఎన్ఎం ఆశా, మహిళా సంఘాలు, యువతతో టీములు ఏర్పాటు చేయాలని డిపిఓకు సూచించారు. అలాగే మున్సిపల్ స్థాయిలో వార్డు ప్రత్యేక అధికారి, వార్డు అధికారి, మెప్మా రిసోర్స్ పర్సన్స్, కౌన్సిల ర్లుతో టీములు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. రేపటి లోగా గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల్లో టీములు ఏర్పాటు జాభితా అందచేయాలని తెలిపారు. మున్సిపాలిటీలో వర్మి కంపోస్టు జరగడంలేదని వారం రోజుల్లో వర్మీ తయారు ప్రక్రియ ప్రారంభం కావాలని మున్సిపల్. కమిషనర్ ను ఆదేశించారు. కుక్కల వృద్ధి నియంత్రణ చర్యల్లో భాగంగా కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహణకు యానిమల్ భర్త్ కేర్ యూనిట్ ను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. కుక్కలు సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో తక్షణమే చర్యలు చేపట్టి నియంత్రణ శాస్త్ర చికిత్సలు చేపట్టాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు, మొక్కలు నాటే అంశాలపై పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, ప్రకృత్వ పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అంటువ్యాధులు నియంత్రణలో సురక్షిత మంచినీటి సరఫరా అత్యంత ప్రధానమని, మంచినీటి వనరులను నెలలో మూడు దఫాలు క్లోరినేషన్ చేయాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ లు, మున్సిపాలిటీలో మురుగునీటి నిల్వలున్న ప్రాంతాలను గుర్తించి పరిశుభ్రం చేయాలన్నారు. దోమలు వ్యాప్తి నిరోధానికి.మురుగునీటి గుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలని తెలిపారు. అలాగే ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి. ఇంకింపచేసి భూగర్భజలాలు పెంచడానికి కమ్యూనిటి ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టాలని డిఆర్డీఓ ను ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు లేని ఇండ్లను గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇరిగేషన్ అధికారులు చెరువులు తనిఖీ పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెరువుల పరిస్థితిపై నివేదికలు అందజేయాలని ఆదేశిం చారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబం డ్రై డే పాటించి ఇంటి పరిసరాలు పరిశుభ్రం చేయు విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాకు వర్ష సూచన ఉన్న నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లులో నివాసం ఉండకుండా చూడాలని, వంగిన చెట్లు, వంగిన విద్యుత్ స్థంభాలు తొలగించాలని అలాగే తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ అధికారులను ఆదేశించారు. వనమహోత్సవంలో భాగంగా కేటాయించిన లక్ష్యం మేర అన్ని శాఖలు మొక్కలు నాటాలని అలాగే పంచాయతి, మున్సిపల్ స్థాయిలో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేయాలని ఆదేశించారు. మొక్కలు లెక్క పక్కాగా ఉండేందుకు ప్రతి మొక్కను జియా ట్యాగింగ్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలో శ్రమదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించి పరిసరాలను. పరిశుభ్రం చేయాలని ఈ కార్యక్రమాలలో యువతను, గ్రామ పెద్దలను, మహిళా సంఘాలను భాగస్వాములను చేయాలని ఆయన స్పష్టం చేశారు. పల్లె ప్రకృతి వనాలలో వ్యర్ధాలు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని పరిశుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎంపీడీవోలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణపై నివేదికల అందజేయాలని డిపిఓ, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మండల, మున్సిపల్ స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాల నిర్వహణకు సన్నద్ధత చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇంటింటి సర్వేలో భాగం జరుగుతున్న సర్వేలో జ్వరాలు ప్రబలన ప్రాంతాల్లో అత్యవసర వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి వ్యాధులు నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. గత సంవత్సరం వ్యాధులు ప్రబలిన ప్రాంతాలను గుర్తించి ముందస్తు వ్యాధి నియంత్రణకు రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. గ్రామ, మున్సిపల్ స్థాయిలో కార్యక్రమాలు పకడ్బందీ నిర్వహణకు కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని డిపిఓను, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా.మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర రావు, ఇరిగేషన్ అధికారులు, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో స్పీకర్‌ను నిలదీసిన అక్బరుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** శాసన సభను క్రమశిక్షణలో పెట్టడమో, లేదంటే సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడమో, లేదంటే క్రమశిక్షణ ఉల్లంఘిస్తున్న వారిని సస్పెండ్ చేయడమో ఏదో ఒకటి చేయాలని ఎంఎంఐ శాసనసభ్యుడు అక్బరుద్దీన్ ఒవైసీ సభాధ్యక్షుడు గడ్డం ప్రసాద్ కుమార్‌ను కోరారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. బిఆర్ఎస్ ఎంఎల్ఏ సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని సిఎం రేవంత్‌రెడ్డి అవమానించారని ఆరోపిస్తూ బిఆర్ఎస్ సభ్యులు ఈ రోజు సభలో వాయిదా తీర్మానం ఇచ్చారు. సభలో సబితకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని పట్టుబడుతూ నిరసన తెలిపారు. అదే సమయంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అధికారాన్ని రాష్ట్రాలకే ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో ఈ అంశంపై చర్చించాలని సిఎం రేవంత్ కోరారు. దీంతో సభలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది.అక్బరుద్దీన్ ఒవైసీ వెంటనే లేచి మాట్లాడారు. నిన్నటి సభలో సబిత పేరును ప్రస్తావించారు కాబట్టి.. వివరణ ఇచ్చుకోవాల్సిన హక్కు ఆమెకు ఉందని పేర్కొన్నారు. ఆమెకు మైక్ ఇవ్వలేదని, సభలో క్రమశిక్షణ ఉల్లంఘిస్తున్న వారిని నిబంధనల ప్రకారం సస్పెండ్ చేయాలని? కానీ, ఆ పని కూడా చేయడం లేదని, తనకు మైక్ కూడా ఇవ్వడం లేదని, ఇది సరికాదని అక్బరుద్దీన్ అసహనం వ్యక్తం చేశారు.

## అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం: శ్రీధర్ బాబు

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జాబ్ క్యాలెండర్ ద్వారా రాబోయే రోజుల్లో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించారు. శాసన సభలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బిల్లును మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడారు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ స్థాపనకు ప్రతిపాదిస్తున్నామని, రెండు లక్షల ఉద్యోగాలు కల్పించడంతో పాటు మరో 20 లక్షల మందికి ఉపాధి కోసం ప్రయత్నాలు చేస్తామన్నారు. ప్రభుత్వం పరంగా అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు గ్రాడ్యుయేట్లలో కొరవడ్డాయని, నైపుణ్యాల పెంపుపై పారిశ్రామికవేత్తలు, విసిలు, విద్యార్థులతో చర్చలు జరిపామన్నారు.

## 18 యూ ట్యూబ్ చానెల్స్‌పై బ్యాన్

**హైదరాబాద్ :** అసత్య వార్తలను ప్రచారం చేస్తోన్న కొన్ని యూట్యూబ్ ఛానళ్లను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఇటీవల రద్దు చేసింది. హీరోహీరోయిన్లను విమర్శిస్తూ చేసిన వీడియోలను, కామెంట్లను 48 గంటల్లోగా తొలగించాలంటూ డిజిటల్ కంటెంట్ క్రియేటర్స్‌కు మా అధ్యక్షుడు మంచు విష్ణు విజ్ఞప్తి చేశారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై నటి మీనా స్పందించారు. మంచు విష్ణుకు థ్యాంక్స్ చెబుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. మా తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన పోస్ట్‌ను షేర్ చేసిన మీనా తప్పుడు కంటెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తున్న యూట్యూబ్ ఛానళ్లపై యాక్షన్ తీసుకున్న మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కు, అధ్యక్షుడు మంచు విష్ణుకు ధన్యవాదాలు. ఇండస్ట్రీ సమగ్రతను కాపాడటంలో మీరు చూపుతోన్న అంకితభావం నిజంగా అభినందనీయం. నటీనటులు ఈ విషయంలో ఎన్నో ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెగెటివ్ కామెంట్స్‌ను ఎదిరించడంలో, మన సంఘాన్ని కాపాడడంలో అందరం కలిసి ముందుకు వెళ్లాలి

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110